జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 19 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 133 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , దక్షణాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:01 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : ద్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కర్నాటక సిఎం సిద్ధరామయ్య కీలక నిర్ణయం

**అభివృద్ధి కింద ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్**

బెంగళూరు,జులై18(ప్రజాజ్యోతి): కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్యేలంతా ఆనందంగా ఉన్నారు. నియోజకవర్గంలో తమ కోరుకున్న విధంగా పనులు చేసుకోవచ్చని

మిగతా1 2లో..

## సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

**పాల్గొని పూజలుచేసిన కమిషనర్ తదితరులు**

హైదరాబాద్,జులై18(ప్రజాజ్యోతి): మాసబ్ ట్యాంక్ సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్

మిగతా 2లో..

## రాసిపెట్టుకో.. మరో పదేళ్లు
# మాదే అధికారం
## పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా

- రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసిచూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సీఎం రేవంత్ ఉద్ఘాటన

కొల్హాపూర్,జులై 18(ప్రజాజ్యోతి): పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె,

మిగతా 2 లో..

### ఉమ్మడి ఎపికన్నా.. కేసీఆర్ హయాంలోనే దోపిడీ

**పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు**

**కేసీఆర్ పాలనపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్**

కొల్లాపూర్,జులై 18(ప్రజాజ్యోతి): తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు

మిగతా 2 లో..

## రూ.కోట్లలో
# వ్యాపారం
## అంతా కల్తీ మాయ





### చెట్లే లేని చోట విచ్చలవిడిగా కల్లు కాంపౌండ్లు..

- ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు చెలగాటం
- కూకట్‌పల్లి ఘటనతో ప్రభుత్వం కళ్లు తెరవాలి
- కల్లు డిపోలకు లైసెన్సులు రద్దు చేయాలి
- దుకాణాలు మూసేయాలని ప్రజల డిమాండ్

బిఆర్ఎస్ పాలకులు ముఖ్యంగా కెసిఆర్ పుణ్యమా అని హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరుచుకున్నాయి. ఎక్కడా కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు వ్యాపారం సాగుతోంది. దీనికి కెసిఆర్, బిఆర్ఎస్ పాలకులు బాధ్యులు. గ్రామాల్లో తాగడానికి కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు తాగి ఇటీవల పలువురు మృత్యువాత పడ్డారు. కూకట్‌పల్లి ఘటనతో కల్లు ఉత్పత్తిపై అనుమానాలు బలపడ్డాయి. గ్రామాల్లో సరిగా ఉత్పత్తి లేకున్నా హైదరాబాద్‌లో భారీగా కల్లు ఉన్నట్లు డిపోలు నడుపుతున్నారు. తాటి, ఈత చెట్ల నుంచి సీజన్ వారీగా మాత్రమే కల్లు వస్తుంది. ఒక్కో చెట్టు నుంచి గరిష్ఠంగా 12 లీటర్ల కల్లు తయారవుతుంది. వాస్తవానికి డిసెంబరు నుంచి కల్లు తీయడం మొదలు పెడతారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో కల్లు ఉత్పత్తి బాగా ఉంటుంది. మే, జూన్ నెలల్లో కల్లు ఉత్పత్తి తగ్గుతుంది.

హైదరాబాద్,జూలై17(ప్రజాజ్యోతి): ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో కల్లు ఉత్పత్తి ఉండదు. ఆ నాలుగు నెలల్లో గీత కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కరు. కానీ.. నగరంలోని కల్లు డిపోల్లో మాత్రం అన్ని సీజన్‌లలోనూ నిరంతరాయంగా కల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. సీజన్ లేనప్పుడు.. కల్లు ఉత్పత్తి కాకున్నా.. విక్రయాలు ఎలా సాధ్యమనేది ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చెప్పడం లేదు. ఇటీవల కూకట్‌పల్లి ఘటనతో కల్లు దుకాణాలపై మళ్లీ ప్రజల్లో ఆందోళన వస్తోంది. వీటిని ఎత్తేయాలని కోరుకుంటున్నారు.

మిగతా 2 లో..



### లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్

**సీఎం రేవంత్‌పై కేటీఆర్ మరోమారు విమర్శలు**

ఖమ్మం,జూలై18(ప్రజాజ్యోతి): తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు

మిగతా 2 లో..

## మామునూరు ఎయిర్‌పోర్టుకు
# సహకరించని కేసీఆర్

- వేగంగా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ పనులు
- నేడుపనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,జులై 18(ప్రజాజ్యోతి): వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత

మిగతా 12 లో..

### ఛత్తీస్‌ఘఢ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

**ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన**

రాయ్‌పూర్,జులై18(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు- చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పులు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు- పోలీసు అధికారులు వెల్లడించారు.

మిగతా 12 లో..

# బీసీ సీఎంను చేసే దమ్ముందా?
## అలా చేస్తే.. నేనూ రాజీనామా చేస్తా
## సీఎం రేవంత్‌కు బీజేపీ అధ్యక్షుడు రామ్ సవాల్

మెదక్,జులై 18(ప్రజాజ్యోతి): బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి



చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలోమాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీ-లను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోదీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

### హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

**లోతట్టు ప్రాంతాలు జలమయం**

హైదరాబాద్,జులై 18(ప్రజాజ్యోతి): నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు

మిగతా 12 లో..


### ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

నాగార్జునసాగర్,జులై18(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రాజెక్టుల ఆధునీకరణ జరగాల్సి ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ హైడ్రో పవర్‌ప్లాంట్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్

మిగతా 12 లో..

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కేసీఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి



జనగామ,జులై 18(ప్రజాజ్యోతి): జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్

మిగతా 12 లో..

# సంపాదకీయం

## భేతాళ కథల్లా బిఆర్‌ఎస్ అవినీతి!

కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు...కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్ధతిలో బిఆర్‌ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్‌ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే...విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్‌ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈజడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ధి తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్‌ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్‌ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్‌ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గించుకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

## హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

హైదరాబాద్,జులై 18(ప్రజాజ్యోతి): హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు.

# రూ.కోట్లలో వ్యాపారం



మొదటిపేజీ తరువాయి..

ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్లు దుకాణాలను నగరాల నుంచి ఎత్తేయాలని అంటున్నారు. రాష్ట్రంలో 77.78 లక్షల ఈత, తాటి చెట్లు- ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అత్యధిక చెట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఈత చెట్లు-న్నాయి. ఇక్కడ తాటిచెట్ల సంఖ్య తక్కువే. రాష్ట్రంలో 4,064 తాడి సహకార సంఘాలు ఉన్నాయి. వాటి పరిధిలో 4,697 కల్లు తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో 1,95,391 మంది సభ్యులున్నారు. తాటిచెట్టు ఎక్కి కల్లు తీసి.. ఆ చెట్టుకిందనే విక్రయించుకోవడానికి ప్రభుత్వం ట్రీ ఫర్ ట్రేడ్‌లైసెన్స్‌లు ఇస్తుంది. ఇలాంటి లైసెన్స్‌లు పొందిన వాళ్లు రాష్ట్రంలో 29,272 మంది ఉండగా.. వాళ్లు 3,541 దుకాణాలను నడుపుతున్నారు. అధికారికంగా ఎక్సైజ్‌శాఖ ఈ లెక్కలు చెబుతున్నా.. అనుమతుల్లేని కల్లు దుకాణాలు అంతకు రెండింతలు ఉంటాయని అంచనా. రెండ్రోజులుగా జరుగుతున్న దాడుల్లోనూ హైదరాబాద్‌లో అనుమతి లేని కల్లు దుకాణాలు వెలుగులోకి వస్తున్నాయి. కల్తీకల్లు తయారీదారులు ఎక్సైజ్ సిబ్బందిని మామూళ్ల మత్తులో దింపుతున్నారు. దీంతో క్లోరల్ హైడ్రేడ్ మత్తులో కల్తీకల్లును తయారు చేసి ప్రజలను ముంచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంతో పోలిస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా తాటి చెట్టు ఎక్కి.. కల్లు గీసే గీత కార్మికులు తగ్గిపోతున్నారు. 2023-24లో గీత కార్మికులకు 53 లక్షల తాటి, ఈత చెట్లు కేటాయించగా.. 2024-25లో కేటాయింపుల సంఖ్య 50 లక్షలకు పడిపోయింది. అంటే.. నిజాయితీగా కల్లు విక్రయించే వాళ్లకు పెద్దగా లాభాలు లేకపోవడంతో గీతకార్మికులు ప్రత్యామ్నాయాల వైపు దృష్టిసారిస్తున్నారు. కానీ, చెట్లే లేని చోట విచ్చలవిడిగా కల్లు కాంపౌండ్లు కొనసాగుతూ.. రూ.కోట్లలో వ్యాపారం సాగుతుండడాన్ని బట్టి.. కల్తీకల్లు ఏ స్థాయిలో విజృంభిస్తోందో అర్థం చేసుకోవచ్చు. అందుకు హైదరాబాద్ కల్లు దుకాణలే నిదర్శనం. వీటిని ఎత్తేస్తే తప్ప ప్రజల ప్రాణాలకు భరోసా లేదు.

# రాసిపెట్టుకో.. మరో పదేళ్లు మాదే అధికారం

మొదటిపేజీ తరువాయి..

నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్




విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

## ఉమ్మడి ఎపికన్నా.. కేసీఆర్ హయాంలోనే దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.



## కర్నాటక సిఎం సిద్ధరామయ్య కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

భావిస్తున్నారు. అయితే పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీ-వల ఎమ్మెల్యేలు మొరపెట్టు-కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటు-పడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ- సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ- సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది.

## సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్తా చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు.

## బస్టాండ్ ప్రాంగణంలో శిశువులకు పాలిచ్చే గదిని ఏర్పాటు చేయాలి



**ఖానాపూర్ జూలై 18 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బాలింతలకు ప్రత్యేకంగా శిశువులకు పాలిచ్చే గదిని ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు షేక్ షకీల్ ఒక ప్రకటనలో కోరారు ఈ మేరకు రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్కు వినతి పత్రాన్ని పంపారు ఉచిత బస్సు సదుపాయం వల్ల మహిళలు అధిక సంఖ్యలో గుంపులు గుంపులుగా రావడం ఇందులో బాలింతలు తమ పిల్లలకు పాలు ఇవ్వడానికి ఇబ్బంది పడడం జరుగుతుందని ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి మహిళలని ఆదుకోవాలని షకీల్ ఆర్టీసీ అధికారులను కోరారు.

## ప్రణాళిక బద్ధంగా చదవాలి



**బెల్లంపల్లి,జూలై 18(ప్రజాజ్యోతి) :** విద్యార్థులు ప్రతిరోజు ప్రణాళిక బద్ధంగా చదివి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్రవారం తాండూరు మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, పడకగది, తరగతి గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలని తెలిపారు. తాజా కూరగాయలు, నిత్యావసర వస్తువులు వినియోగించాలని అధికారులను ఆదేశించారు.

## అసిస్టెంట్ లేబర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**బెల్లంపల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలోని అసిస్టెంట్ లేబర్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్య ఓ మహిళ వద్ద 30, 000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమెతో పాటుగా మధ్యవర్తిగా ఉన్న మరో బయటి వ్యక్తిని కూడా పట్టుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా చేయాలి



**బెల్లంపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ మున్సిపల్ అధికారులను శుక్రవారం ఆదేశించారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అమృత్ పథకంలో కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణాలను పరిశించారు. అనంతరం అధికారులకు తగు సలహాలు ఇచ్చారు.

## గోసపడుతున్న గార్డ్స్...

- సెక్యూరిటీ అధికారులను, టేకేదారుడినీ లెక్క చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సూపర్వైజర్..



**మందమర్రి, జూలై 18 (ప్రజాజ్యోతి) :** మందమర్రి సింగరేణి ఏరియా సెక్యూరిటీ విభాగంలో ఒప్పంద ప్రతిపాదనలో మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ కొద్ది నెలల క్రితం నుంచి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ లకు విధులు కేటాయిస్తుంది. నలుబై మందికి పైగా మురళి మ్యాన్ పవర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ లలో అందరికి సమానంగా డ్యూటీలు కేటాయించాల్సిన సూపర్వైజర్ కొందరికి మాత్రమే డ్యూటీలు కేటాయించడం కనిపిస్తుంది. నెలలు సంవత్సరాలు గడుస్తున్న డ్యూటీలు లేక గోసపడుతున్న మాజీ కార్మికుల వారసులైనా గార్డ్స్ ఇది ఏమిటి అని అడిగితే డ్యూటీలు పొందుతున్న వారు ల్యాండ్ లూసర్స్ అంటూ చెప్పడం తన కనుసన్నల్లో ఉండే వ్యక్తులకు ఎలాంటి ఆధారాలు లేకుండా తను చెప్పిన వారు ల్యాండ్ లూసర్స్ అని ప్రకటించడం వింత పోకడగా ఉందని కంటతడి పెడుతున్నారు డ్యూటీలు దక్కని గార్డ్స్. భూ బాధితులుగా గుర్తించి సెక్యూరిటీ గార్డ్స్ విధులు కేటాయించడం తెలిసిందే. విధుల్లో చేరిన ల్యాండ్ లూసర్స్ కావచ్చు మాజీ కార్మికుల వారసులు కావచ్చు అందరినీ సమానంగా చూస్తూ సమానంగా డ్యూటీలు కేటాయించాల్సిన సూపర్వైజర్ బాధ్యతరహితంగా నడుచుకోవడం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడం గమనార్హం. 21ఒ1 సూపర్వైజర్ ఉండాల్సిన నిబంధనలకు విరుద్ధంగా సూపర్వైజర్ నడుచుకోవడం కొందరు గార్డ్స్ లకు డ్యూటీలు కేటాయించడం కోసం తన చేతివాటం చూపించడం జరిగిందని గార్డ్స్ నుండి ఆరోపణలు ఉన్నాయి. ఒకే కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం అనే సింగరేణి నినాదానికి మాకు సంబంధం లేదని ఏరియా సెక్యూరిటీ అధికారులను లెక్క చేయకుండ, అనుభవం అవగాహన బాధ్యత లేని కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి బలైపోతున్నారు గార్డ్స్. గార్డ్స్ మధ్య విబేధాలు ఏర్పడటం రోజుకు రోజుకు అవి తీవ్ర స్థాయికి చేరడం చూస్తూ టెండర్ పొందిన నాటి తేదీ నుండి నేటి వరకు కొందరికి డ్యూటీలు కేటాయించడం మిగిలిన వారికి జీవనాధారం లేకుండా చేయడంతో డ్యూటీల సమస్య కాస్త సామాజిక సమస్యగా మారుతున్నట్లు తెలుస్తోంది. ఏరియా అధికారి రవి అదేశాలతో గార్డ్స్ లకు న్యాయబద్ధంగా డ్యూటీలు ఇవ్వనున్నట్లు కాంట్రాక్టర్ గత శనివారం చార్ట్ ప్రకటించడం వెంటనే సూపర్వైజర్ డిలీట్ చేసి అర్ధరాత్రి మరో చార్ట్ ప్రకటన విడుదల చేయడం విశేషం. ఈ వారం కేకే 2 ఉపరితల గనిలో సెక్యూరిటీ సిబ్బంది డ్యూటీ నుండి చెప్పా పెట్టకుండా వెళ్లిపోవడం ఆది మరువకముందే మరో ఘటనలో కేబుల్ అపహరణకు గురికావడం పై ఏరియాలో బాధ్యత లేక భద్రత లేకుండా పోయిందనీ కార్మికుల నుండి విమర్శలు ఉన్నాయి..

## అంగన్వాడి కేంద్రాల్లో నాసిరికమైన కోడిగుడ్లను
# సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి

ప్రజా సంఘాలు డివైఎఫ్ఐ కేవీపీస్ డిమాండ్



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 18 ప్రజా జ్యోతి :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ కి అంగన్వాడి కేంద్రాల్లో సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఆధ్వర్యంలో వినతి పత్రం సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది కొమరం భీమ్ జిల్లాలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన నాసిరికమైన కోడిగుడ్లను సరఫరా చేస్తూ చిన్న పిల్లలను అనారోగ్య పాలు చేస్తున్నారు రెండు రోజుల క్రితం వాంకిడి మండలంలోని జైత్పూర్ అంగన్వాడి కేంద్రంలో పాడైపోయిన కోడిగుడ్లను అందిస్తున్న క్రమంలో ఆ చిన్నారి తండ్రి గ్రుడ్లను పరిశీలించగా గుడ్లు చెడిపోయి గ్రుడ్ల నుండి పిల్లల సైతం అవుపించాయని తేలింది అంతేకాకుండా నాసిరికమైన పుచ్చిపోయిన పప్పులు సరఫరా చేస్తూనట్లు బయటపడింది ఆయా మండలాల్లో పనిచేస్తున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన సదరు కాంట్రాక్టులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతుంది రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు ఆరోగ్యవంతులుగా పౌష్టికాహార లోపం లేకుండా ఉండాలని ఒక దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్న క్రమంలో అధికారుల పర్యవేక్షణ కొరవడి పౌష్టికాహారం కాస్త విషహారంగా మారుతుంది ఈ అంశాలపై దృష్టి సారించి సదరు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అదేవిధంగా పర్యవేక్షణ చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలి





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 18 ప్రజాజ్యోతి :** కొమరం భీమ్ జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని గ్రామపంచాయతీలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి విపరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యదర్శి వాడ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి మిషన్ భగీరథ వ్యవసాయ, పౌరసరఫరాలు వైద్య ఆరోగ్య, విద్యుత్ హౌసింగ్ శాఖల అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల వివరాలను ట్రైనింగ్ మేనేజ్మెంట్ పోర్టల్‌లో నమోదు చేసే అంశంపై అందించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమరం భీమ్ జిల్లాలోని గ్రామపంచాయతీలలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా వాస్తవిక సమాచారాన్ని నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు గ్రామ పంచాయతీలో మొత్తం సాగు విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల రకాలు పశువులకు అందుబాటులో ఉన్న పశుగ్రాసం వివరాలు గ్రామపంచాయతీలో బ్యాంకు సేవలు బ్యాంకు మిత్ర నగదు డిపాజిట్లు ఉపసంహరణ సేవలు గ్రామపంచాయతీ పరిధిలో అందుబాటులో ఉన్న వివరాలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల వివరాలు నమోదు చేయాలని తెలిపారు గ్రామపంచాయతీలలో తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న అరుల కుటుంబాల సంఖ్య గ్రామ పంచాయితీల పరిధిలో కబ్జా నివాస గృహాల వివరాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల ప్రజలపై జరిగిన ఘటనల వివరాలు, ఏమైనా జరిగి ఉంటే వాటి ప్రస్తుత స్థితిగతులు గ్రామపంచాయతీలలో ఆరోగ్య భీమా కలిగిన కుటుంబాల సంఖ్య, అందుబాటులో ఉన్న నర్సరీలు, సామాజిక పింఛన్లు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగ పింఛనుల సంఖ్య, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందుతున్న కుటుంబాల వివరాలు విద్యుత్ సౌకర్యం కలిగిన ఇండ్ల సంఖ్య ఇతర పూర్తి వివరాలను ట్రైనింగ్ మేనేజ్మెంట్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు ప్రతి సమాచారాన్ని క్లుప్తంగా నమోదు చేయాలని, పూర్తి వాస్తవిక సమాచారాన్ని సేకరించాలని తెలిపారు కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని
# ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోంది

- మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాము
- బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 18, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మహంకాళి, దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతకు ముందు ఐఐఐటి వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యవహారంలో ఎమ్మెల్యేను
# వెడ్మ ఫౌండేషన్ను బదనాం చేస్తే సహించేది లేదు



**ఖానాపూర్ జూలై 18 (ప్రజాజ్యోతి) :** డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యహారంలో అనవసరంగా కొందరు పని గట్టుకొని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను వెడ్మా ఫౌండేషన్ ను బదనాం చేస్తే సహించేది లేదని రెయిసెంటర్ ఆదివాసీ పేదలు శుక్రవారం ప్రకటనలో అన్నారు. మైక్రోఫైనాన్స్ చైర్మన్ కృష్ణకు, వెడ్మ ఫౌండేషన్కు ఎలాంటి సంబంధం లేదన్నారు. అనవసరంగా ఫౌండేషన్ పేరును అప్రతిష్ట పాలు చేసేందుకు సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారికి తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు. మైక్రోఫైనాన్స్ చైర్మన్ కృష్ణతో మిత్రుత్వం ఉన్న మాత్రాన ఆయన చేసే చట్ట వ్యతిరేక పనులకుఎలాంటి మద్దతు ఉండదన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదన్నారు. మైక్రోఫైనాన్స్ చైర్మన్ కృష్ణను నాలుగు నెలల క్రితమే ఎమ్మెల్యే పక్కన పెట్టారని ఆయనను క్యాంప్ ఆఫీస్ వద్దకు రావద్దని హెచ్చరించారన్నారు. గత నెల క్రితం ఎమ్మెల్యే జన్మదిన వేడుక సభలో ఇకనుండి మైక్రో ఫైనాన్స్ కృష్ణతో ఎలాంటి సంబంధాలు తనకు లేవని స్పష్టం చేశారన్నారు. డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభోత్సవానికి బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు వెళ్లి కారక్రమాలో పాల్గొన్నరని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆ కార్యక్రమానికి వెళ్లలేదన్నారు. కృష్ణ వ్యవహార శైలిలో వచ్చిన మార్పును గమనించి అతన్ని పక్కన పెట్టారని రాయి సెంటర్ నాయకులు స్పష్టం చేశారు సోషల్ మీడియాలో ఇకముందు ఎమ్మెల్యే పై ఎలాంటి పోస్టులు పెట్టిన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## బాడ్మింటన్ పోటీలను ప్రారంబించిన ఎంపీ గోడం నగేష్

నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**ఖానాపూర్ జూలై 18 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం యోనెక్స్ సన్ రైస్ 11వ తెలంగాణ స్టేట్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2025పోటీలను అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్ బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, లు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రతీష్ రాథోడ్ పాల్గొనగా రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్ జిల్లా, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు హాజరయ్యారు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆటలు కూడా వ్యాయాయంలో ఒక భాగమేలని దీనివల్ల ఆరోగ్యపర సమస్యలు తీరిపోతాయని ఎంపీ నగేష్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పలువురు ప్రసంగాల్లో ఉన్నారు.

## క్రీడల ద్వారా మానసిక శారీరక అభివృద్ధి

- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- వాంకిడి సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్





**వాంకిడి, జులై 18 ప్రజాజ్యోతి :** వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, మాదకద్రవ్యాల వ్యసన నివారణపై అవగాహన కల్పించేందుకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడింది. వాలీబాల్ టోర్నమెంట్ ను వాంకిడి సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల యువత, క్రీడాకారులకు గంజాయి, డ్రగ్స్ వాడక దుష్ప్రభావాలు, న్యాయపరమైన ఫలితాలు గురించి స్పష్టంగా వివరించారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలి అవలంబించాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడల ద్వారా మానసిక శారీరక అభివృద్ధి ఉంటుందని సూచించారు.. ఈ టోర్నమెంట్ లో మొత్తం 16 టీమ్స్ పాల్గొనగా అందులో జైనూర్ పొలస టీం జట్టు మొదటి బహుమతి గెలుపొందగా, ద్వితీయ వాంకిడి జెడ్పీ పాఠశాల,మూడవ బహుమతి డైలీ క్రికెట్ యూత్ గెలుపొందారు. గెలుపొందిన వారికి షీల్డ్ ప్రదానం చేశారు.

## 3 రోజులు పాటు తపాలా సేవలు అంతరాయం

- నిర్మల్ సబ్ డివిజన్ పోస్టల్ అధికారి సందీప్




**ఖానాపూర్ జులై 18(ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం పోస్టల్ డిపార్ట్మెంట్ సేవలు మూడు రోజుల పాటు నిలిచిపోతాయని నిర్మల్ సబ్ డివిజన్ పోస్టల్ అధికారి సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు ఉమ్మడి ఆదిలాబాద్; జిల్లాలో ఈనెల 19 నుండి 21 వరకు తపాలా సేవలు నిలిపివేయునట్లుతెలిపారు తపాలా సేవల్లో నూతన సాఫ్ట్ వేర్ 2.0 ప్రవేశపెట్టా నున్నట్లు తపాలా సేవలన్నింటీని ఒకే ప్లాటఫామ్ నిర్వహించే కారణంగా ఈ మూడు రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తపాలా కార్యాలయంలలో సేవలు నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. పోస్టల్ తపాలా వినియోగదారులు సహకరించాలని పోస్టల్ అధికారి సందీప్ కోరారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత సీఐ అజయ్ వెల్లడి



**ఖానాపూర్ రూరల్ జూలై 18(ప్రజాజ్యోతి) :** నేటి మొక్కలే రేపటివనాలని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యం కావాలని, ఖానాపూర్ సిఐ సీహెచ్ అజయ్ అన్నారు. శుక్రవారం మండలం లోని మస్కాపూర్ గ్రామ మెట్పల్లి ప్రధాన రహదారి ప్రక్కనగల వాసవి స్కూల్ లో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా చిన్నారులు వారి వారి ప్రతి పుట్టినరోజు నాడు మొక్కలు నాటాలని అన్నారు సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించినప్పుడే అవి పెరిగి పెద్దవయి దాని ఫలితాలు అందుతాయి అన్నారు. అంతకు ముందు వన మహోత్సవం పురస్కరించుకొని చిన్నారులు చేసిన నాటికలతో పాటు నృత్యాలు అందర్నీ ఎంతగానో అలరించాయి. తరగతి గదిలో నీ గ్రీన్ డే అలంకరణ ఆకట్టుకుంది. అనంతరం 150 మొక్కలను నాటారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాము నాయక్, ప్రిన్సిపల్ హర్ష వర్ధిని, డైరెక్టర్ పుప్పాల సాగరిక కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో విద్యార్థులచే బోనాల సంబరాలు



**ఖానాపూర్, జూలై 18( ప్రజా జ్యోతి) :** తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ఖానాపూర్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ బద్దంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ పడాల ప్రభాకర్ పడాల దీప్తి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని బోధించారు. స్కూల్ ఆవరణను తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా అందంగా అలంకరించారు. బోనాల సందర్భంగా బోనం సమర్పణ, సాంప్రదాయ నృత్యాలు, పాటలు, నాటికలు సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ఉత్సాహంగా ప్రదర్శించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ, "మన సంప్రదాయ పండుగలను పాఠశాల స్థాయిలో నిర్వహించడం ద్వారా పిల్లల్లో సాంస్కృతిక చైతన్యం పెంపొందుతుంది అని అన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాల విజయాలు

- ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
- ప్రతి పేదవానికి ప్రతి సంక్షేమ పథకం అందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం
- ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 18:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ,సంపత్ కుమార్ ధ్వర్యంలో ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఎర్రవల్లి మండల అధ్యక్షుడు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో 3500 ఇందిరమ్మ ఇండ్లు అవసరమైతే లబ్ధిదారులు విజ్ఞప్తి మేరకు రెండో విడుత మరో 3500.ఇండ్లు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని తెలియజేస్తూ.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. నిరుపేదకు ఆరోగ్య శ్రీ,ఉచిత కరెంటురెండు లక్షల రుణ మాఫీ 500 బోనస్ మూడు నెలల సన్న బియ్యం ఒక్కేసరి ఇచ్చిన చరిత్ర మాద్ది అన్ని గుర్తు చేస్తూ నిరంతరం రేషన్ కార్డుల మంజూరు రైతు బరోసా, ఆత్మీయ బరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు. బిసిలకు 42/ రిజర్వేషన్స్ ఎస్సీ వర్గీకరణ.విదేశీ పెట్టు బడులు ఉద్యోగ ఉపాధి కల్పనలాంటి పథకాలలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ముందుకు పోతుందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సోమనాద్రి, రుక్మనంద రెడ్డి, రామచంద్ర రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటేష్, బిచుపల్లి, హనుమంతు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్నవిగ్రహం కోసం స్థలాన్ని కేటాయించండి



**దేవరకద్ర జులై 18 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న విగ్రహ స్థలం కేటాయించాలని కోరుతూ శుక్రవారం ముదిరాజ్ సంఘం నాయకులు తహశీల్దార్ కృష్ణయ్య,మరియు మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు కి వినతి పత్రం సమర్పించారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ కు ముదిరాజ్ సంఘం నాయకులందరూ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమూ రి శ్రీనివాసులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకట్రాములు,టికే బుచ్చన్న,,సి. నరసింహ,ఉషన్న,భాస్కర్,నరేష్,వెంకటేష్,రంజిత్, హన్మంత్ ,రవి, కొండన్న ,కార్తీక్,అభిలాష్, రాజు,నాగరాజు మరియు ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.




## స్వామీజీ ఆశీస్సులు అందుకున్న రమేష్ చారి



**మల్దకల్ జూలై18(ప్రజా జ్యోతి డివిజన్):**అఖిలభారత బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని నరసారావు పేట లో ఇటీవల సన్మానింపబడి జీర్ణ దేవాలయ ఉద్ధారక బిరుదును పొంది,ప్రశంసా పత్రం అందుకున్న శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు రమేష్ చారిని ఉత్తరాది మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాదుల వారు మహబూబ్నగర్ లో శుక్రవారం శ్రీ మూల రాముని పూజ అనంతరం ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ..

**దేవరకద్ర జులై 18 ప్రజా జ్యోతి** మున్సిపల్ పరిధిలోని బలుసుపల్లి గ్రామంలో శుక్రవారం జి మధుసూదన్ రెడ్డి (ఎమ్మెల్యే) ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం నాయకులు భూమి పూజ చేశారు. తదుపరి ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందించారు. తదుపరి గ్రామంలో మున్సిపల్ కమిషనర్ పర్యటించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారం మురికి నీరు ఉండరాదని ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని ఆయన కోరారు. తదుపరి కమిషనర్ ను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు.ఈవో సీతా నాయక్. బలుసుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట చంద్రమౌళి .విలేజ్ సెక్రటరీ ప్రవీణ్ .పెద్ద మొక్కల ఆంజనేయులు. దుబ్బ ఆంజనేయులు .పెద్ద మొక్కల నర్సింలు. రాము .గణేష్ .జంగా వెంకటేష్ .దాసరి మహేష్ .దాసరి రామంజి. తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ హాస్పిటల్ త్వరలోనే రి ఓపెనింగ్

- అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు త్వరలోనే వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుంది
- అలంపూర్ చౌరస్తా హాస్పిటల్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్






**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 18:** జోగులాంబ గద్వాల జిల్లా లోని అలంపూర్ చౌరస్తా వంద పడకల ఆసుపత్రిని శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ,సంపత్ కుమార్ సందర్శించడం జరిగింది. అక్కడికి ఆసుపత్రి సిబ్బంది వైద్యులతో చర్చించడం జరిగింది. వెంటనే ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రాతిపదికన ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ,బిఆర్ఎస్ పరిపాలనలో ఎలక్షన్ల కోసం ఒక పావుగా వాడుకున్న ఆసుపత్రి నేడు శిథిల వ్యవస్థకు చేరిందని ఎంతోమందికి వైద్య ఆరోగ్య సేవలందించాల్సిన ఆసుపత్రి ఇలా ఉండడం చాలా బాధాకరమని అన్నారు, ఆస్పత్రిలో అవసరమైన ఎక్విప్మెంట్ మరియు సిబ్బందిని వెంటనే నియమించాలని సంబంధిత మంత్రిగా దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అలంపూర్ ఏరియా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అని సంపత్ కుమార్ తెలిపారు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అలంపూర్ నియోజకవర్గంలో చేసుకొనే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ వెంట ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ సయ్యద్,జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ వినోద్ కుమార్, జోగులాంబ దేవాలయ కమిటీ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి,అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు పదాధికారులు ముఖ్య నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**అడ్డాకుల, జూలై 18 (ప్రజాజ్యోతి)** బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి కార్యకర్తలు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అడ్డాకుల పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి మాజీ మండల అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్, బిజెపి యువ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు టంకరి వెంకటేష్, గొల్ల మన్నెంకొండ, సునీల్, రత్నం, యాకోబు, వీరేష్, వెంకటేష్ యాదవ్, గొల్ల బాబు, రాములు యాదవ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ మోహన్ రెడ్డి, తోట శ్రీహరి, షఫీ అహ్మద్, దశరథ రెడ్డి, రవీందర్ రెడ్డి, వేగనాథ్, భీమన్న యాదవ్, రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చినుకు పడితే చాలు రోడ్లన్నీ చిత్తడి చిత్తడే



**దేవరకద్ర జులై 18 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో చినుకు పడిందంటే చాలు రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా ఉండడంవల్ల పాదచారులు అనేక అవస్థలు పడుతున్నారు. గత రాత్రి వర్షానికి తాసిల్దార్ కార్యాలయం సమీపంలో రోడ్లని బురద మయంగా మారిపోయినది. అక్కడ సిసి రోడ్లు వేయమని ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపణ చేస్తున్నారు. ఇప్పటికైనా శ్రద్ధ తీసుకొని కనీసం మొరమైన వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## అమ్మవారికి ఘనంగా పూజలు





**దేవరకద్ర జులై 18 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో శుక్రవారం కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు ఆలయ ప్రాంగణంలో కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**దేవరకద్ర జులై 18 ప్రజాజ్యోతి** ఇంటి పరిసరాలను ప్రజలు యజమానులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు కోరారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆశ వర్కర్లు అంగన్వాడి ఉపాధ్యాయులు వాడ వాడ తిరుగుతూ ఇంటి ముందు ఉన్న మురికి నీళ్లను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అపరిశుభ్రతగా ఉంటే అనేక వ్యాధులు వస్తాయని అందుకు ప్రజలు జాగ్రత్త తీసుకొని ఇంటిముందల పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ కోరారు. డ్రై డే కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 23న, విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

- వామపక్ష విద్యార్థి సంఘాలు పిడిఎస్‌యు-ఏఐఎస్ఎఫ్ గద్వాల్ జిల్లా కమిటీలు




**గద్వాల జూలై18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు.గద్వాల్ జిల్లా కేంద్రంలో పి డి ఎస్ యు ఆఫీసులో సమావేశములో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాష, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలనీ కోరారు.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి,ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ, నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ 23న గద్వాల్ జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో పి డి ఎస్ యు,ఏ ఎస్ ఐ ఎఫ్ నాయకులు నాగరాజు, హరీష్, దానయ్య, కాశీమ్, వీరేష్, తిరుమలేష్, నరసింహ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై18:**నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని దుప్పటిగట్టు గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం రోజు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ అతి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వహిస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం కెసిఆర్ తన ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఉద్యమాలు చేయడం జరిగిందానీ,రాష్ట్రం ఏర్పడిన తరుణంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పది సంవత్సరాలు అధికారం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నాడు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కేసీఆర్ తన ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరచి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు కొనసాగించారాని అన్నారు.నేడు మాత్రం తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ,ఎన్నికల సందర్భంగా తమ మేనిఫెస్టోలో పెట్టిన పథకాలతో హామీలు అమరపరుస్తామని హామీ ఇచ్చి నామమాత్రంగా చిన్న చిన్న పథకాలను అమలుపరచడం జరుగుతుందని అన్నారు. స్థానిక ఎన్నికలలో కొడంగల్ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ నెంబర్ సలీం,మాజీ కోస్గి మార్కెట్ చైర్మన్ వీరారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మద్దూరు,కొత్తపల్లి మండల అధ్యక్షులు గోపాల్,మధుసూదన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రాములు విఠల్, బసప్ప, రాజు రెడ్డి, రామ్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హై లిప్యాడ్ ప్రాంగణం వద్ద సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన కలెక్టర్, ఎమ్మెల్యే






**నాగర్ కర్నూల్ జులై 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం లోని జట్ పోల్ గ్రామం వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్, శంకుస్థాపన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం బేగంపేట్ విమానాశ్రయం నుంచి కొల్లాపూర్ మండలం జట్ పోల్ గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెలిపాడ్ ప్రాంగణం వద్ద ఘనంగా స్వాగతం పలికిన ఎంపీ మల్లు రవి,జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎస్పీ ఎమ్మెల్యేలు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా నేతన్నలు భరోసా పథకంలో చేరుటకు దరఖాస్తుల ఆహ్వానం

- చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య

**గద్వాల జూలై18(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జిల్లా నేతన్నలు భరోసా పథకంలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకంలో చేరుటకు జియో ట్యాగ్ నెంబరు కలిగిన చేనేత కార్మికులు నిత్యం పనిలో ఉంటూ నిర్దేశించిన మేర చేనేత వస్త్రాలు ఉత్పత్తి చేయగలిగి,పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకంలో నమోదైన వారు మరియు18 సం.వయసు నిండిన వారు ఈ పథకానికి అర్హులనీ తెలిపారు. భరోసా పథకం క్రింద చేనేత కార్మికులకు వేతన ప్రోత్సాహకం సంవత్సరానికి గరిష్టంగా రూ.18,000లు, సహాయ కార్మికుడికి రూ.6000లు, వేతన మద్దతును అందించడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ ప్రామాణిక వీవ్స్ లేబుల్ ప్రత్యేకమైన లోగోతో ప్రతి తెలంగాణ లేబుల్ చేయబడిన ఉత్పత్తికి నేత గుర్తింపుతో రూపొందించబడినది కనీసం నాణ్యత ప్రమాణాలను నిర్ధారిస్తుంది.కావున జిల్లాలోని చేనేత కార్మికులు ఫామ్ ఏ,ఫామ్ బి నింపి వీటితో పాటు వీవర్, కార్మికుని యొక్క రెండు ఫొటోలు,ఆధార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ జతచేసి ఈ నెల 25 లోగా చేనేత జోలి శాఖ కార్యాలయం,రూం నెం.ఎఫ్-28, మొదటి అంతస్తు నందు సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర వివరములకు 9573730056, 9666922281ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరారు.

## ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలి

- పూర్వ విద్యార్థి వేనేపల్లి వంశీరావు
- లింగసానిపల్లిలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి



**కల్వకుర్తి జులై 18( ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని లింగసనిపల్లి గ్రామం లో మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సూరభి వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఆయన పూర్వ విద్యార్థి వేనేపల్లి వంశీరావు దంపతులు పాఠశాలలో దాదాపు వంద మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పాడ్స్, పలకలు, పెన్ను లు అందిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్ట పడి చదువుకొని ఉన్నత స్థానం లోఉండాలన్నారు, చదువుకుంటేనే సమాజం లో గుర్తిపు ఉంటుంది అన్నారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు అజీమ్, వేనేపల్లి అపర్ణ, నంబి శంకర్, రాజు గౌడ్, జియా, రాజు,ఖలీల్ ప్రధానోపాధ్యాయులు నెహ్రూ ప్రసాద్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కీ.శే.ఠాకూర్ బంగారమ్మ చిరస్మరణీయులు

: మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణ 21 డివిజన్ కు చెందిన రిటైర్డ్ టీచర్ కీర్తి శేషులు ఠాకూర్ బంగారమ్మ హిందీ పండిట్‌గా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ప్రజలందరికీ సుపరిచితులుగా, సౌమ్యురాలిగా ప్రజలందరి మనసుల్లో చిరస్మరణీ యురాలుగా నిలిచిపోతుందని నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కొనియాడారు. నేడు అనారోగ్యంతో ఠాగూర్ బంగారమ్మ మృతిచెందగా వారి భౌద్దకాయానికి నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంకేస అరుణ, కొంకిస కిరణ్, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, పెద్దపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ వేముల కట్టస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెమలి ఉదయ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయం

- మృతి చెందిన కొత్తూరి రవి మాదిగ కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం అందజేత
- నెమలి ఉదయ్ మెమోరియల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు శుక్రవారం నెమలి ఉదయ్ మెమోరియల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ.మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సాయంగా సన్న బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు నెమలి నర్సయ్య మాదిగ మాట్లాడుతూ..ములుగు మండలం ప్రస్తుత రంగా రావుపల్లి(లంబాడి పల్లి) గ్రామస్తుడు ఎమ్మార్పీఎస్ కార్యకర్త కొత్తూరి రవి మాదిగ కుటుంబానికి దశ దినకర్మ నిమిత్తం మానవీయ కోణంలో సహాయం అందజేసినట్లు తెలిపారు. భారతదేశ మహాజన పీడిత వర్గాల దిక్సూచి,అనాథ హక్కుల పోరాట వేదిక, వ్యవస్థాపకుడు, వికలాంగుల ఆత్మబంధువు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాలలో ఎమ్మార్పీఎస్ కార్యకర్త కొత్తూరి రవి మాదిగ కార్యకర్తగా ప్రతిసారి దప్పుతో సభలకు,బహిరంగ సభలకు తూచ తప్పకుండా హాజరైన కొత్తూరి రవి మాదిగ మరణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి యువత పేద,మధ్య తరగతి వర్గాల బిడ్డలు ఆర్థికపరమైన విషయాలలో మానసిక క్షోభకు గురై చెడు వ్యసనాలకు బానిసలై ఆత్మహత్యల పాలు కావడం బాధాకరమని అన్నారు.యువతతో పాటు ఆర్థిక మానసిక ఇబ్బందులలో ఉన్న కుటుంబాలను ఆర్థిక అసమానతలు మానసిక ఇబ్బందులు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక, సామాజిక,వెనుకబాటుపై ఆలోచనలు ప్రత్యేక ఉన్నతాధికారుల ద్వారా సర్వే చేస్తూ ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని నెమలి నర్సయ్య మాదిగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమ సమితి జిల్లా నాయకుడు(కుల పెద్ద)గద్ద మల్లయ్య యాదవ్, ఎంఈఎఫ్ లంజెపల్లి రవి మాదిగ(మహాజన గ్రామ పంచాయతీ కార్మికులు %ఇ% ఉద్యోగుల విభాగం) ములుగు జిల్లా ఇంచార్జి, ఎమ్మార్పీఎస్ బరిగలపల్లి గ్రామ కార్యదర్శి కొమ్ముల సతీష్ మాదిగ,రంగారావు పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు పసుల కిరణ్ మాదిగ,కుల పెద్ద పసుల రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మరిపెడకు జడ్జీల రాక...

**మరిపెడ,జూలై18( ప్రజాజ్యోతి) :** నేడు మరపెడకు మహబూబాబాద్ జిల్లా కోర్ట్ జడ్జి ఎండి రఫీ,తొర్రూర్ కోర్ట్ జడ్జి ధీరజ్‌లు రానున్నారు. మరిపెడ మండలంలో ఏర్పాటు కానున్న జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు.. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కూరగాయలు మార్కెట్ సముదాయ భవనంతో పాటు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో ఉన్న ఐటీడీఏ భవనాలను సందర్శించనున్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

- నూతన రేషన్ కార్డుల పంపిణీ



**నర్సంపేట/జులై/ప్రజాజ్యోతి :** నర్సంపేట నియోజకవర్గంలోని సిటిజన్ క్లబ్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి, నూతన రేషన్ కార్డుల పంపిణీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి ఆర్థికంగా బలోపేతం అయ్యేటట్లు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం వివిధ పథకాలు ప్రవేశపెట్టామని అన్నారు. త్వరలోనే నర్సంపేట పట్టణ కేంద్రంలో పెట్రోల్ బంక్ మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండల మహిళా సమాఖ్యలకు అందించిన ఆర్టీసీ బస్సుల నియోజకవర్గ ఆరు మండలాల మహిళా సమాఖ్యలకు ప్రతీ నెల రూ.70 వేల ఆదాయం వస్తుందని అన్నారు. అదే విధంగా నర్సంపేట నియోజకవర్గంలో మొదటి విడతలో నేడు 2064 నూతన రేషన్ కార్డులు,10209 కుటుంబ సభ్యుల అదనంగా నమోదు చేసిన కార్డులు అందించినట్టు తెలిపారు. రేషన్ కార్డుల కార్యక్రకమం నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యులకు బ్యాంక్ లింకేజీ ఋణాలు, వడ్డీ లేని ఋణాల, ప్రమాద భీమా చెక్కులు అందిచారు.కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద,జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, డీఆర్డీఓ కౌసల్య దేవి, డీఎస్ఓ కిష్టయ్య, ఆర్డీఓ ఉమారాణి,మార్కెట్ చైర్మెన్లు పాలాయి శ్రీనివాస్, హరీష్ రెడ్డి, వైస్ ఛైర్మెను హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుస్తాం..
- 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా
- 40 లక్షలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ
- మంత్రి పొన్నం ప్రభాకర్







**భీమదేవరపల్లి, జూలై 18 (ప్రజా జ్యోతి) :** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మండలాన్ని తీర్చిదిద్దుతానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలో ములకనురు లోని శ్రీ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎంఆర్ఎఫ్, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్, స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,ఇతర అధికారులు, ముఖ్య నేతలు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలో 44 మహిళా సంఘాలు ఉంటే 21 సంఘాలకు స్టీల్ బ్యాంకులు మొదటి దశలో ఇస్తున్నాం.. త్వరలో 23 సంఘాలకు ఇస్తాం అన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుస్తాం.. పెళ్ళిళ్ళు శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడాలి అని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వేడి అన్నం ప్లాస్టిక్ కవర్ లో వేసుకొని తినడం వల్ల అది విషంగా మారి క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయి.. అందరూ స్టీల్ వస్తువులు మోదుగా ఇస్తారు వాడాలి అన్నారు. నియోజకవర్గంలో 340 హోటల్ ఉంటే హోటల్‌కి 100 చొప్పున 34 వేలు గ్లాస్‌లు అందించాం. భీమదేవరపల్లి మండలంలో 49 హోటల్‌లకు 4900 స్టీల్ గ్లాసులు అందించాం.. ప్లాస్టిక్ లో చాయ్ తాగడం వల్ల మనకి మనం పైసలు ఇచ్చి కాన్సర్ తెచ్చుకుంటున్నట్టు.గత 10 ఏళ్లలో ఈ మండలానికి ఒక్క డబుల్ బెడ్ రూం కూడా రాలేదు.. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. మొదటి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.ఇప్పుడు రెండవ దశ ఇల్లు వస్తున్నాయి. ప్రతి ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం.మీకు ఇల్లు కట్టుకోవడానికి పెట్టుబడికి మహిళా సంఘాల నుండు లక్ష రూపాయల రుణం ఇస్తారు. 400-600 ఫీట్లలో లోపే ఇల్లు నిర్మించాలి అని అన్నారు.

ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి తో ముందుకు పోతున్నాం..

10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు వస్తున్నాయి.గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేకపోయింది. మండలానికి 1286 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. డబ్బులు ఉన్నోళ్లు మాత్రమే తినే సన్న బియ్యం అందరికీ పంపిణీ చేస్తున్నాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల చేశాం.. పంట పెట్టుబడి సహాయం కింద అందించాం. రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. ఆర్టీసీలో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం.. దాదాపు 7 వేల కోట్ల రూపాయలు మహిళలు అదా చేశారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు, మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. బస్సులకు మహిళలను యజమానులను చేసింది, మహిళా సంఘాల ద్వారా బస్సులు అందించాం.10 సంవత్సరాల తర్వాత మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం.. ఇప్పుడే 40 లక్షల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించారూ. సోలార్ పవర్ ప్రాజెక్టులు మహిళలకు ఇస్తున్నాం..మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం కార్యక్రమాలు తీసుకుంది. రాబోయే కాలంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం.. గత ప్రభుత్వం గల్లా ఖాళీ చేసింది... ఆర్థిక విధ్వంసం చేశారు. ప్రజా పాలన- ప్రగతి బాట కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా కలెక్టర్ స్నేహ శబరీస్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, స్టీల్ బ్యాంక్ కిట్ల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల మంజూరు పత్రాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యా లత, డిఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, హౌసింగ్ డిఇ సిద్దార్థ నాయక్, స్థానిక తహసీల్దారు రాజేష్ ,ఎంపీడీవో వీరేశం, ఇతర సంబంధిత అధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేని పాలకులు

- ఇంటి స్థలాలు,పట్టాలు, ఇండ్లు,మౌలిక సదుపాయాలు కల్పించాలని జూలై 22న కలెక్టరేట్ వద్ద ఆందోళన
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




**నర్సంపేట/జులై/ప్రజాజ్యోతి :** సమస్యలతో సతమతమవుతున్న పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని రాజకీయాల కోసం హామీలు గుప్పిస్తూ ఆచరణలో గాలికి వదిలేస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆరోపించారు. జిల్లాలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని జూలై 22న జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు ఎంసిపిఐయు వరంగల్ నగర కమిటీ సమావేశం కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ తరగతుల ప్రజానీకం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఆచరణలో అరాకొర అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నాయని స్థానికంగా కనీస మౌలిక సదుపాయాలు సైతం కల్పించకపోవడం సిగ్గుచేటని అన్నారు. పేదలు ప్రభుత్వ భూములను గుర్తించి కాపాడాలని అలాగే నిలువ నీడ కోసం గుడిసెలు వేసుకొని పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని గత అనేక దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప పేద ప్రజలకు మాత్రం ఇండ్లు ఇండ్ల స్థలాలు పట్టాలు అందని ద్రాక్షగానే మిగిలాయని అన్నారు. పేదల నివసించే కాలనీలు వాడల్లో మంచినీటి సౌకర్యం డ్రైనేజీ రోడ్లు వీధిదీపాలు సైతం సరిగా లేని పరిస్థితి నెలకొన్నదని ఇలాంటి పరిస్థితుల్లో అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పేదల నివసించే కాలనీలలో సందర్శించి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వారి కుట్రలను గమనించాలని కోరారు. ఈ క్రమంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 22న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టినట్లు బాధిత ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఆ దిశలో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్,నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాలోత్ సాగర్,ముక్కెర రామస్వామి,నగర నాయకులు ఐతం నాగేష్, మాలోత్ ప్రత్యూష,గణిపాక ఓదెలు,నలివెల రవి,పరిమళ గోవర్ధన్ రాజు, తాటికాయల రత్నం, సింగారపు దాసు,ఎండి అక్బరుద్దీన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరన్న సన్నిధిలో మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

- పలు రోడ్లు శంకుస్థాపన చేసిన మంత్రి
- మోడల్ స్కూల్ విద్యార్థులతో మంత్రి ముచ్చట్లు









**భీమదేవరపల్లి, జూలై 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయానికి విచ్చేసిన మంత్రికి దేవాలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను చిత్రపటాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ 4.00 కోట్ల రూపాయల వ్యయంతో నారాయణగిరి నుండి కొత్తకొండ వరకు రోడ్డు వెడల్పు అభివృద్ధి చేయడానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలో ములకనూరులో ఓపెన్ జిమ్ ప్రారంభించిన మంత్రి పొన్నం. ప్రభాకర్ జిమ్‌లో స్థానిక ప్రజలతో కలిసి ఎక్సర్సైజ్ చేశారు. వన మహోత్సవంలో బాగంగా ములకనూరు మోడల్ స్కూల్ లో మొక్కలు నాటి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్ కు తెలిపారు. కొద్దిసేపు విద్యార్థులతో మంత్రి, కలెక్టర్ సంభాషించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ముల్కనూర్ కేంద్రంలోని ఎస్బిహెచ్ బ్యాంకు వద్ద ముల్కనూరు నుండి కొత్తపల్లి వరకు నిర్మించబోవు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,జెడ్పీ సీఈవో విద్యా లత, డిఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, హౌసింగ్ డిఇ సిద్దార్థ నాయక్, స్థానిక తహసీల్దారు రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర సంబంధిత అధికారులు,కాంగ్రెస్ నాయకులుకాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, పిడిశెట్టి కనకయ్య, ఊస కోయిల ప్రకాష్, చంద్రశేఖర్ గుప్తా, కేతిరి లక్ష్మారెడ్డి, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, యాటపోలు శ్రీనివాస్, పూదరి రవీందర్, చింతరాజు, కంకల సమ్మయ్య, సిద్ధమల్ల వెంకటేష్, కొంగుండ సమ్మయ్య, కన్నెబోయిన కుమారస్వామి, నగర బోయిన నాగరాజు, శ్రీపతి సంపత్ కుమార్, తాళ్ల తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు చిదురాల స్వరూప, బొక్కల స్రవంతి, మండల మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సుహాసిని, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అంబాల మంజుల, అన్నపూర్ణ,అన్ని గ్రామాల మహిళ అధ్యక్షురాలు, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, గణవేన కొమురయ్య ,గజ్జల రమేష్ ,పొన్నాల మురళి, డాక్టర్ ఎద్దులాపురం తిరుపతి ,బొల్లంపల్లి రమేష్ ,గుడి కందుల రాజు, ప్రశాంత్, వల్లపు మహేందర్ ,రంగు మణిదీప్ ,అరవింద్ గౌడ్ ,వేణు, అరవింద్, కృష్ణ , ఎర్రబెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వరుణ్, నాయకులు శ్రావణ్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## మారేడుగొండ చెరువులోకి నీటిని విడుదల చేసిన మంత్రి సీతక్క

33/11 కేవి విద్యుత్ ఉప కేంద్రం పనులను ప్రారంభించిన మంత్రి



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం అడవి రంగాపూర్ గ్రామంలో రూ.3.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవి విద్యుత్ ఉప కేంద్రంను పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వెంకటాపూర్ మండలం బూర్గుపేట మారేడుగొండ చెరువులోకి నీటిని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, గామీణ నీటి సరఫరా,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి నీటి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధికారులు,మండల అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో సింహగర్జన సభ కోసం కమిటీల ఏర్పాటు



**హసన్ పర్తి, జూలై-18(ప్రజాజ్యోతి) :** ఆగస్టు 13న హైదరాబాదులో జరగబోయే వికలాంగులు, వృద్ధులు, వితంతువుల "సింహగర్జన" సభను విజయవంతం చేసేందుకు హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం పెగడపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం కమిటీ సమావేశం నిర్వహించారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జ్ ఆరేపల్లి పవన్ మాదిగ, కో-ఇంచార్జ్ రాజారపు భిక్షపతి మాదిగ పాల్గొన్నారు. వి హెచ్ పి ఎస్(వికలాంగుల హక్కుల పోరాట సాధన సమితి) నాయకులు దామెర ప్రభాకర్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల కమిటీలను ఏర్పాటు చేశారు.

**విహెచ్‌పిఎస్ మండల కమిటీ సభ్యులు :** అధ్యక్షులుగా గన్నోజు శ్రీనివాస చారి,ప్రధాన కార్యదర్శి గన్‌రాత్రి రాజు, సహాయ కార్యదర్శి యాదబోయిన రమేష్,కార్యదర్శి లింగమ్మల శిరీష, కోశాధికారి దామెర ప్రభాకర్,

**వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల కమిటీ :** అధ్యక్షులు భీమారం సులోచన, ప్రధాన కార్యదర్శి చల్ల ఆలియా, ఉపాధ్యక్షులు ఎలుకదండి మల్లికాంబ, సహాయ కార్యదర్శి దానర సమ్మయ్య, కార్యదర్శి పెండ్యాల సువర్ణ, ప్రచార కార్యదర్శి రేణిగుంట్ల సునీత, కోశాధికారి దామెర జయమ్మ, గౌరవ సలహాదారులు దామెర శాంతమ్మ, మట్టడు సాంబయ్య, దామెర కాంతమ్మలు ఎన్నికయ్యారు. పెగడపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సభ విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## హసన్ పర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోరుతూ ఎంపీకి వినతిపత్రం



**హసన్ పర్తి, జూలై-18(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ ఎంపీ శ్రీమతి కడియం కావ్య కి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గురువారం ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హసన్ పర్తి రోడ్ రైల్వే స్టేషన్‌లో నాలుగు ట్రాకులు ఉన్నప్పటికీ కేవలం మూడింటికే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉంది. నాల్గవ ట్రాక్ పైకి బ్రిడ్జి విస్తరించలేని కారణంగా ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి ని నాల్గవ ట్రాక్ వరకు విస్తరిస్తే, పక్కనే ఉన్న పెరవెల్లి వెంచర్ మార్గంగా బస్సులు, ఆటోలు వెళ్లే అవకాశం కలిగి, చుట్టుపక్కల 20 గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం లభించనుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు దాసరి రాజు, తాళ్ల శ్యామ్, హసన్ పర్తి మండల బిజెపి అధ్యక్షుడు మారం తిరుపతి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు కుంభకర్ సాయి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు త్రైత సిద్ధాంత భగవద్గీత వితరణ


- ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి



**ఎల్కతుర్తి జులై 18 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం లోని వల్భాపూర్ గ్రామంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవాసమితి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ వల్బపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసారని శ్రీ పశుపతినాథ్ స్వామి ఆలయం వద్ద వారిని కలిసి త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం అందించామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవాసమితి ఎల్కతుర్తి మండల శాఖ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన మాజీ మంత్రి దయన్న పాదయాత్ర

- దేవాదుల కాలువల ద్వారా చెరువులు చెక్ డ్యాములు నింపాలి
- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి జూలై 18 ప్రజాజ్యోతి :** దేవాదుల కాలువల ద్వారా చెరువులు చెక్ డ్యాములు నింపాలిఆని కోరుతూ రైతుల పక్షాన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం రైతులు బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం మాధపురం నుండి మొదలుయిన రైతుల పక్షాన పాదయాత్ర సాగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోనే రాయపర్తి మండలం నుండి మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, ఎల్ల స్వామి,సాయి గౌడ్ భారీ ఎత్తున రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలి

తుంగతుర్తి, జులై 18,(ప్రజా జ్యోతి):
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలందరూ రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం



చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి నయ వంచన పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని వివరించారు.అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గాన్ని పదేళ్లపాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నాయకత్వంలో మెజార్టీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్,కేతిరెడ్డి గోపాలరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మట్టపెల్లి శ్రీశైలం యాదవ్ ,గోపగాని రమేష్ తో పాటు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

చిట్యాల జులై 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):
మాజీమంత్రి ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు చిట్యాల బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కనకదుర్గమ్మ



ఆలయ కూడలిలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ కేక్ కట్ చేసి మాజీ మంత్రి ఈ జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కురెల్ల లింగస్వామి, కోనేటి ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు జిట్టా శేఖర్, ఆవుల ఆనంద్, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, కంభంపాటి నరసింహ, రామగిరి జనార్దన్ రావు, మదురి రవీందర్ రావు, పోలోస్ కన్నయ్య చారి, కూనూరు శంకర్, రాములు, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు చింతల

భువనగిరి,జులై 18(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో ప్రజల్లో యువకుల్లో చైతన్యం నింపిన ప్రజల,బాధల ప్రతిధ్వని కరెంటు,చీకట్లను



పారదోలిన యోధుడు మొక్కవోని నిబద్ధత తొ పని చేసే సాహసం,కలిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట శాసనసభ్యులు గుంతకంట్ల జగదీశ్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన,నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మాజీ మంత్రి అష్ట,ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో, సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు.చింతల వెంట ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, యాదాద్రి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, జులై 18,(ప్రజా జ్యోతి):
రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నియోజకవర్గ అభివృద్ధి కి వరాల కురిపించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని నివాసంలో శాసనసభ్యులు మందుల సామెల్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష

**హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలి**

**పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండొద్దు**

**ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**జెన్కో గెస్ట్ హౌస్ లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి**

**నాగార్జున సాగర్ ప్రధాన విద్యుత్ ఉ త్పత్తి కేంద్ర%శీ% ను పరిశీలన**

**హాజరైన ఎమ్మెల్యేలు జై వీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్**

నల్గొండ (నాగార్జున సాగర్): జులై 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):
రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష నిర్వహించారు. ముందుగా అధికారులు అన్ని అధికారులు హైడ్రో



ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆయా పవర్ ప్రాజెక్టుల వారిగా ప్రస్తుత పరిస్థితిని వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశ నిర్దేశం చేస్తూ..... అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ లలోని అన్ని యూనిట్లు వినియోగంలో తీసుకురావాలన్నారు. నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు. పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని, అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షించాలని, ముందు నుండే సమీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం పవర్ కు డిమాండ్ పెరుగుతున్నదని, సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉ ంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉ ందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, దీనిపై అధ్యయనం చేసి పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అప్డేట్ అయ్యేలా చూడాలన్నారు. ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీ పై దృష్టి సారించాలని, ప్రపంచవ్యాప్తంగా



రెన్యువబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు. గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ను అందించగలిగామని, ఇందుకుగాను ఆయన శాఖలోని అధికారులు, సిబ్బందిని అభినందించారు. విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొండ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్, హైడల్ డైరెక్టర్ పి. బాలరాజు, సిఇ నారాయణ, ఎస్ఈ లు వెంకటరమణ, ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం, సివిల్ ఎస్ ఈ డి .రామకృష్ణారెడ్డి, సి ఈ మంగేష్ కుమార్, ఈ ఉపేందర్ తదితరులు హాజరయ్యారు.

## కృత్రిమ కరువుకు సర్కారు దే బాధ్యత

### కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్‌చేసి పొలాలకు నీళ్లివ్వండి

### ఫ్లెక్సీలు ధరించి విచిత్ర వేషధారణతో నిరసన తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు

తుంగతుర్తి, జూలై 18,(ప్రజా జ్యోతి):
కృత్రిమ కరువుకు కాంగ్రెస్ సర్కారు దే బాధ్యత అని, కన్నెపల్లి పంపు హౌస్ మోటర్లు ఆన్ చేసి పొలాలకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వర్షాలు కురవకపోవడంతో రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నది ఉప్పొంగీ ప్రవహిస్తుండడంతో కన్నెపల్లి పంపు మోటర్లు ఆన్ చేసి పొలాలకు నీళ్లు ఇవ్వాలని తమ నాయకులు అడిగితే... పొంగిన బ్యారేజీ నుంచి ఎత్తిపోయాలా అని ప్రశ్నిస్తుండడం హాస్యాస్పదంగా ఉ ందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ సాధించిన ఘనతను కాంగ్రెస్ ఘనతగా చెప్పుకుంటున్నారాని ఎద్దేవ చేశారు. నీటి పారుదల శాఖ మంత్రిగా ఉండి విషయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడి తన అజ్ఞానాన్ని బయట పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు.కన్నెపల్లి పంప్‌హౌస్ మినీమం డ్రా లెవల్ 93.5మీటర్లు అయితే 96 మీటర్ల ఎత్తున నీళ్లు ప్రవహిస్తున్నాయని, మోటర్లు ఆన్‌చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన అని చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే ప్రతి సంవత్సరం 25 ఎకరాలు వ్యవసాయం చేస్తానని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే ఒక రైతు బిడ్డగా గోదావరి జలాలు ఈ తుంగతుర్తి ప్రాంతానికి తీసుకువచ్చి రైతన్నను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.





బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ప్రభుత్వ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేసి మాజీ మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కన్నెపల్లి పంపు ను ఆన్ చేసి కాళేశ్వరం జలాలను విడుదల చేయాలంటూ బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు ధరించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి,దొంగరి శ్రీను, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, ఉపాధ్యక్షులు మల్యాల రాములు, గోపగాని రమేష్, వీరోజి, ఆంగోతు నరేష్,చింతకుంట్ల మనోజ్, దూది గాని లింగయ్య, కడారి దాసు మట్టిపల్లి వెంకట్, పూర్ణ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సుదర్శన క్రియ యోగ మెడిటేషన్ తరగతులు

చిట్యాల జులై 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):
యోగా ప్రాణామాయం ధ్యానం సుదర్శన



క్రియ వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిద్ర నాణ్యత కూడా పెరుగుతుందని శ్రీనివాసరావు గురూజీ అన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు సారథ్యంలో చిట్యాల లోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో శుక్రవారం ప్రారంభమైన మెడిటేషన్, సుదర్శన క్రియ శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా తరగతికి హాజరైన వారికి పలు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించారు. మానసిక ప్రశాంతత పెరిగి ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. కింద కూర్చోలేని వారు కూడా కుర్చీలో కూర్చొని యోగ చేయవచ్చని సూచించారు. బైపాస్, స్టంట్ చేయించుకున్న వారు సైతం తరగతులకు హాజరై తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచు కోవచ్చని అన్నారు. మన అందరి లక్ష్యం మాత్రల ఉపయోగం లేని జీవితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోకల దేవదాస్, గంజి గోవర్ధన్, ఏళ్ల బయన్న, కోనేటి యాదగిరి, బూరుగు కృష్ణమూర్తి, మేడిశెట్టి ఉమా శంకర్, పొన్నాల లక్ష్మయ్య, పోకల అశోక్, పోకల కర్ణాకర్, కందాటి కృష్ణారెడ్డి, కొంతం కృష్ణారెడ్డి, చెరుకు సైదులు, పట్ల జనార్ధన్, మేడబోయిన శ్రీను, చిలువేరు నరేష్, ఆనగంటి గిరి, వనమా ప్రవీణ్, భోగా యాదగిరి, బొడ్డు శ్రీను గౌడ్, శివరామకృష్ణ, బొలుగూరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి, జూలై 18 ( ప్రజా జ్యోతి ):
ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నార్కట్పల్లి ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా



గ్రంధా లయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన సూర్యాపేట, యాదాద్రి, భువనగిరి, నల్లగొండ జిల్లా ప్రజల ఆశీస్సులతో రాజకీయాల్లో మరియు ముందుకు వెళ్లాలని వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణ, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, చౌడంపల్లి మాజీ సర్పంచ్ మధు, చిన్న నారాయణపురం సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్, శ్రీను, సత్తిరెడ్డి, బాణాల భాస్కర్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ చెరువు గట్టు గాదె లింగయ్య, మాజీ వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి, ఎక్స్ పి ఎస్ ఎస్ చైర్మన్ అంజిరెడ్డి, పాశం సత్తిరెడ్డి, నాగరాజు, రవిచంద్ర, గబ్బర్, మోటి లక్ష్మణ్, మేడి శంకర్, దొడ్డి రాములు, మర్రి నరసింహ, మిరియాల రమేష్, కొమ్ము అశోక్, గాద మల్లికార్జున్, చీర మధు, ఆది మధు, మేడి కిరణ్, గాదె అజయ్, కాసర్ల మని, పెరుమాళ్ళ రవి, బెల్లి సందీప్, జానీ, స్వామి, రవి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి స్వాగతం పలికిన మల్లేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

కొండమల్లేపల్లి, జులై 18,(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలో శుక్రవారం రోజున నాగార్జున సాగర్ లో పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వెళ్తున్న సందర్భంగా తెలంగాణ



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి కొండమల్లేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక చౌరస్తాలో ఆపి స్వాగతం పలికారు.స్వాగతం పలికిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి నాగరాజ్ నాయక్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,చింతపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందుల వెంకటయ్య గౌడ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్ ,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ ,నీలం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాల కోసం శ్రీ రాజ రాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**రాజంపేట జూలై 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వర్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో రాజంపేట మండలం కేంద్రాలు చెందిన పలువురు గ్రామస్థులు తమ ఇంటి వద్ద బిందెలలో నీళ్లు నింపి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. శివలింగానికి జలాభిషేకం చేసి, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని భక్తులు శరణు గమించారు. గ్రామంలో వర్షాలు కురవాలని, రైతులకు సకాలంలో సాగు అవకాశం దక్కాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పిట్ల శ్రీను, గుర్రాల రాము, బండారి నరసింహులు, ఆకుల భాను, కుమ్మరి రమేష్, గుర్రాల గిరిబాబు, గుర్రాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తుల ఈ భక్తి యుక్తి కార్యక్రమం అక్కడి ప్రజల్లో భక్తి భావనను రేకెత్తించింది.

## ఈ-పంచాయతీ ఆపరేటర్ల ఆందోళన వేతనాలు

– చెల్లించకపోతే రాజీనామా చేస్తామని హెచ్చరిక?



**రాజంపేట జూలై 18 (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా ఈ-పంచాయతీ విధుల్లో ఉన్న కంప్యూటర్ ఆపరేటర్లు తమ వేతన భద్రతపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాజంపేట మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ, పంచాయతీ అధికారి రఘురాం, లకు వినతిపత్రం అందజేస్తూ, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కోసం ఎచ్ఆర్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,579 మంది ఆపరేటర్లు 2015 నుండి సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటివరకు సరైన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 జనవరి నుంచి వారి వేతనాలు కమిషనర్ కార్యాలయం ద్వారా బదిలీ కావడం వల్ల, రూ.22,750 నుండి రూ.19,500కి వేతనం తగ్గినదని పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వారం రోజుల్లో చెల్లించకపోతే సామూహిక రాజీనామాలకు సిద్ధమవుతున్నట్టు హెచ్చరించారు. అలాగే, 10 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎచ్ఆర్ పాలసీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతమయ్యే అవకాశం ఉందని సంఘం నేతలు స్పష్టం చేశారు. సమస్యలు కొనసాగితే గ్రామీణ ఈ-గవర్నెన్స్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

## బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి


– బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి





**బాన్సువాడ ఆర్ సి జూలై 18 ప్రజా జ్యోతి** బ్యాంకుల్లో డబ్బులు డ్రా చేసుకొని వెళ్తున్న వారిని దుండగులు టార్గెట్ చేసుకొని దోసుకెళ్తున్నారని, బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిఎస్పి విట్టల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం బాన్సువాడ డిఎస్పి కార్యాలయంలో బ్యాంకు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు సెక్యూరిటీ కల్పించడం మన బాధ్యతని, బ్యాంకు చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీని నియమించాలని సూచించారు. ఏటీఎంలో అవసరానికి మించి డబ్బులు నిల్వ చేయవద్దని, అవసరాన్ని బట్టి ఏటీఎంలలో డబ్బులు ఉంచాలని తెలిపారు. డబ్బులు విత్ డ్రా చేసే వినియోగదారులు తమ వెంట ఒకరిని బ్యాంకులకు తీసుకెళ్లి డబ్బులు డ్రా చేయాలన్నారు. డ్రా చేసిన డబ్బులతో ఎక్కడ ఆగకుండా నేరుగా ఇంటికి వెల్లాలని సూచించారు. సైబర్ నేరాలు బాగా పెరిగిపోతున్నాయని, ఫేక్ కాల్స్ మెసేజ్ లకు ఎవరూ స్పందించొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొచ్చెర మైసమ్మ ఆలయంలో పస్కరాజుల పండగ





**బాన్సువాడ ఆర్ సి జులై 18 (ప్రజా జ్యోతి)** .. ప్రసిద్ధిగాంచిన కొచ్చర మైసమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు సందడి చేశారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండల కేంద్రానికి సమీపంలోని కొచ్చెర మైసమ్మ ఆలయానికి ఒక విశిష్టత ఉంది. ఇక్కడికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుంటే ,కోరిన కోర్కెలు తీరుతాయని ప్రగాఢ నమ్మకం. మండలంలోని మైలారం గ్రామ శివారులోని కొచ్చర మైసమ్మ ఆలయానికి మంగళ, శుక్ర, ఆదివారాల్లో పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం మైలారం గ్రామస్తులు ఆలయంలో మేకలు, కోళ్లతో మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని మైలారం గ్రామస్తులు ఆషాడంలో మొక్కులు తీసుకోవడం ఆనవాయితీ తర్వాతే ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. గ్రామం మొత్తం ఆలయం వద్ద మొక్కులు తీర్చుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది.

## గ్రామాల్లో డ్రైడే ఫ్రైడే పర్యటన

నీటి నిల్వల పరిశీలన, మొక్కల సంరక్షణపై అధికారుల దృష్టి



**రాజంపేట జూలై 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి, పొందుర్తి గ్రామాలలో శుక్రవారం జరిగిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమం సందర్భంగా అధికారులు ఇంటింటా తిరిగి త్రాగునీటి నిల్వలు, వాటి నిర్వహణ పరిస్థితులను సమీక్షించారు. ప్రజల వద్ద ఉన్న నీటి నిల్వల వినియోగం, శుద్ధి విధానాలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ నర్సరీలలో మొక్కల పెంపకం, వాటి సంరక్షణపై అధికారుల దృష్టి సారించారు. మొక్కలకు తగిన నీటి సరఫరా, గడ్డల తవ్వకం, అవసరమైన పోషకాలు అందించే విధానాలను సమీక్షించారు. అదేవిధంగా, నిర్మాణంలో ఉన్న మరియు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన అధికారులు, గృహ వినియోగం, మౌలిక సదుపాయాల లభ్యతపై సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో మండల ప్రత్యేక అధికారి అపర్ణ, ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీఓ రఘురాం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు గ్రామస్తులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. నీటి నిల్వల నిర్వహణ పట్ల ప్రజల సహకారాన్ని అభినందించారు.

# పదేళ్ల తర్వాత తెలంగాణలో పండగ..!

– నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతోనే రేషన్ కార్డు పంపిణీ

– ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**ఎల్లారెడ్డి జూలై 18 (ప్రజా జ్యోతి )** పదేళ్ల తర్వాత తెలంగాణలో నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టి రేషన్ కార్డ్ లబ్ధిదారులకు పండగ వాతావరణం కల్పించారని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని గత పదేండ్ల ఈ ఒక్క లబ్ధిదారునికి కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని నిరీక్షణ చేశారని ఆరోపించారు. రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు దూరమయ్యారన్నారు. రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని నష్టం జరిగిందని విమర్శించారు. రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందలేదని రాజు ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు పేద ప్రజలు వినియోగించుకోలేకపోయారన్నారు. ఎల్లారెడ్డి డివిజన్ లో కొత్తగా 2616 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. ప్రజా సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు పట్టించుకోవడం లేదని. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎవరు కూడా అపోహలు చెందకూడదని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అనవసరమైన మాటలు నమ్మి తప్పుదోహ పట్టద్దన్నారు. ఈ నియోజకవర్గంలో నేను ప్రతి గడపగడపకు తిరిగానని నీరు పేదలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు నమ్మి న్నను ఎమ్మెల్యే స్థానానికి అవకాశం ఇచ్చిన ప్రతి నిరుపేద కుటుంబానికి రుణపడి ఉంటాను అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇసుక, మొరం అనేక సమస్యలు వస్తున్నాయని, ఈ విషయాన్ని సభ ద్వారా అధికారులు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరు కూడా ఇబ్బందులు పెట్టకూడదని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పార్థసింహారెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలంలో మొత్తం 1217 మంది దరఖాస్తులు చేసుకున్నారని అందులో మొదటి ప్రాధాన్యత 645 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని మిగిలిన 572 దరఖాస్తులు పరిశీలిస్తున్నామన్నారు. లింగంపేట్ మండలంలో మొత్తం1574 మందికి 728 నూతన రేషన్ కార్డులు, మిగిలిన 846 దరఖాస్తులు, గాంధారి మండలంలో మొత్తం 2114 దరఖాస్తులు చేసుకోగా 1165 మందికి నూతన రేషన్ కార్డులు, మిగిలిన 989 మంది దరఖాస్తులు, నాగిరెడ్డిపేట్ మండలంలో మొత్తం 742 మంది దరఖాస్తులు చేసుకోగా 78 మందికి నూతన రేషన్ కార్డులు, మిగిలిన 664 మంది దరఖాస్తులను పరిశీలిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున్, ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి, ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్ కుమార్, నాగిరెడ్డిపేట్ తహసీల్దార్ శ్రీనివాస్ రావు, గాంధారి తహసీల్దార్ రేణుక చౌహన్, లింగంపేట్ తహసీల్దార్ సురేష్, ఎల్లారెడ్డి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, గాంధారి వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ బండారి పరమేష్, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, నాగిరెడ్డిపేట, లింగంపేట్ గాంధారి మండలాల అధ్యక్షులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ తండాలో ఉచిత వైద్య శిబిరం







**రాజంపేట జూలై 18 (ప్రజా జ్యోతి).**రాజంపేట మండలం ఎల్లాపూర్ తండా గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ ఆఫీసర్ వినయ్ మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై అవగాహన కలిగి, పలు వ్యాధులతో బాధపడుతున్న రోగులను గుర్తించి రక్తపరీక్షలు నిర్వహించామన్నారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామ సెక్రటరీ గౌరీ పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యానికి శ్రద్ధ తీసుకోవడంలో శిబిరం ప్రధానపాత్ర పోషించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# బోర్డు.. పెట్టారు..

ప్రజాజ్యోతి కథనానికి స్పందన
సూచిక బోర్డును ఏర్పాటు చేసిన వైద్యాధికారి





దవాఖానకు.. దారేది

భీమ్ గల్ జూలై 7 ప్రజాజ్యోతి. భీమ్ గల్ పట్టణం కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూచించే బోర్డు పూర్తిగా మసకబారింది. పాతవారికి తప్ప కొత్తవారు ఆసుపత్రి ఎక్కడుందో వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. దుకాణ సముదాయాల మధ్య ప్రధాన దారి ఉండడంతో దారి ఏర్పడక ,బోర్డు కనబడక కొత్తగా వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. వైద్యాధికారి స్పందించి బోర్డును ఏర్పాటు చేయాలని మండల ప్రజల కోరుతున్నారు.

**భీమ్‌గల్ జూలై 18 ప్రజాజ్యోతి** భీమ్‌గల్ పట్టణం లోని ప్రభుత్వఆసుపత్రిని సూచించే బోర్డు పూర్తిగా మసకబారడంతో ఈ నెల 8 న ప్రజాజ్యోతి పత్రికలో దవాఖానకు ..దారేది.. అన్న కథనం ప్రచురితం అయింది. దీంతో స్పందించిన స్థానికి ప్రభుత్వ వైద్యాధికారి అజయ్ పవార్ శుక్రవారం ఆసుపత్రి ముందు నూతనంగా లిఖించిన సూచిక బోర్డును ఏర్పాటుచేశారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పోచారం





**బాన్సువాడ ఆర్ సి జులై 18(ప్రజా జ్యోతి)** నియోజకవర్గంలోని 66 మంది లబ్ధిదారులకు శుక్రవారం బాన్సువాడ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 23,25,500 చెక్కులను ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాన్సువాడలో 15 మంది లబ్ధిదారులకు రూ. 9.42 లక్షలు, బీర్కూర్ మండలంలో ఇద్దరు లబ్ధిదారులకు రూ. 45,000, నసురుల్లబాద్ మండలంలో 8 మంది లబ్ధిదారులకు రూ. 2.47 లక్షలు, మొస్రా మండలంలో ఒక లబ్ధిదారునికి రూ. 38 వేలు, చందూర్ మండలంలో ఐదుగురు లబ్ధిదారులకు రూ. 1.67 లక్షలు, వర్ని మండలంలో ఆరుగురు లబ్దిదారులకు రూ. 2,69,500, రుద్రూర్ మండలంలో ఒక లబ్ధిదారునికి రూ. 11 వేలు, కోటగిరి మండలంలో 9 మంది లబ్ధిదారులకు రూ. 3,31,500, పోతంగల్ మండలంలో 8 మంది లబ్ధిదారులకు రూ. 2.14 లక్షలు విడుదలైనట్లు తెలిపారు.

## కార్మికుల ఇన్సూరెన్స్‌లు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే ఆలోచనను విరమించుకోవాలి



**బాన్సువాడ ఆర్ సి జులై 18 (ప్రజా జ్యోతి)** భవన నిర్మాణ కార్మికులు మరణిస్తే వారి క్లైమ్ లను ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడ సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశములో మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు పోరాట ఫలితంగా సంక్షేమ బోర్డు ఏర్పాటైందని, లేబర్ కార్డు కలిగిన వారు సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణం, డిసబిలిటీకి సంబంధించిన క్లైమ్ లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వం కట్టబెట్టే ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. జిల్లాస్థాయిలో భవన నిర్మాణ కార్మికుల కోసం యూనియన్ ప్రతినిధులతో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. 55 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ. 5 వేలు పింఛను అందించాలని కోరారు. ఈ సమావేశంలో కమ్మరి రాములు, సాయిలు, హన్మాండ్లు, బాలయ్య, నయీముద్దీన్ పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

– ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్



**కమ్మర్ పల్లి జులై 17,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలం అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నాగపూర్ గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఎంపీడీవో రాజా శ్రీని వాసు పాల్గొని ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పనితీరును పరిశీలించారు. ప్రతి శుక్రవారం గ్రామస్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ఇళ్లలో ఉన్న నిల్వ నీటిని పారబోయించి ఫ్రైడే డ్రైడే పాటించే విధంగా అవగాహన కల్పించాలని కోరారు అదేవిధంగా గ్రామంలో పారిశుధ్య పనుల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి బ్లీచింగ్ పౌడర్ చల్లడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో సంధ్య పంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎం,ఆశాలు అన్ని గ్రామాల లో పంచాయతీ సిబ్బంది ఆరోగ్య సిబ్బంద ఐసిడిఎస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

## అలరించిన బోనాల పండగ కార్యక్రమం



**చందూరు ప్రజా జ్యోతి జులై 18:** చందూర్ మండలం కెంద్రంలోని ఫ్యూచర్ లైన్ పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ బోనల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ కావున విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాఢ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయం. ఈ కార్యక్రమంలో అకాడమీక్ డైరెక్టర్ ప్రెమ్ కుమార్ ఉపాధ్యాయులు ఉదయ శ్రీ, నిశిత, హారిక, సులోక్షన , సంధ్య, లలిత జయ శ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఊర్లో భాజపా జెండా ఎగరాలి

- రానున్న ఎన్నికల్లో విజయం కమలం పువ్వుదే..!
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు..!







**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని, రానున్న ఎన్నికల్లో కమలం పువ్వు విజయం సాధించేందుకు కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక తొలిసారిగా మెదక్ జిల్లా పర్యటనకు ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి వచ్చిన ఆయనను నర్సాపూర్ భాజపా శ్రేణులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ముందుగా నర్సాపూర్ పరిధిలోని మల్లన్న స్వామి ఆలయం నుండి పట్టణంలోని ప్రధాన కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించి, గజమాతో సన్మానించారు. అనంతరం చౌరస్తా వద్దనున్న ఆ పార్టీ జెండాను ఎగరవేశారు. భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి యాదవ్, రఘువీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుకి ఘన స్వాగతం





**కౌడపల్లి ప్రజా జ్యోతి జూలై18** శుక్రవారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచందర్ రావును కౌడిపల్లి మండల కేంద్రంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఖాజిపేట రాజేందర్, మండల అధ్యక్షుడు ఖాజిపేట రాకేష్ ఘనంగా స్వాగతం పలికారు రామచంద్ర రావు ను శాలువాతో సన్మానించడం జరిగింది వీరితోపాటు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో %ాదీజ% మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, మండల ప్రధాన కార్యదర్శిలు లక్ష్మణ్, కుమార్, నీరూడి సాయి, కృష్ణ పటేల్, వనమాల రాజు, నర్సింలు, కిష్టయ్య, ప్రవీణ్, షాగ రాజు, హరీష్ గౌడ్, మహిపాల్, నాగభూషణం, శ్రీనివాస్, రవి, రాజు, కొండల్, జిల్లా నాయకులు,జిల్లా పదాధికారులు మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు శక్తి కేంద్రం ఇన్చార్యులు బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి





**పెద్ద శంకరంపేట్ జూలై 17ప్రజా జ్యోతి** ఎద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ లోని మహిళా సమైక్య వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను పేదలకు అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .తొమ్మిది రోజుల్లోనే 9,000 కోట్ల రూపాయల డబ్బులను రైతుల ఖాతాలలో ఎకరాకు 6000 చొప్పున వేయడం జరిగిందని అలాగే రెండు లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయిని మధుసూదన్. నాయకులు నారా గౌడ్, ఆర్ ఎన్ సంతోష్ కుమార్ . దాచ సంగమేశ్వర్. సుభాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

- జగదేవపూర్ మండలంలో విషాదం
- సంతాపం వ్యక్తం తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు



**జగదేవపూర్: జూలై 18( ప్రజాజ్యోతి)** గుండెపోటుతో ఓ ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలో చోటు చేసుకుంది. దీంతో పీర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో తీవ్ర విషాదానికి దారి తీసింది. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. జగదేవపూర్ మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన కేతోజ్ సోమాచారి(55) పీర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా రోజు మాదిరిగానే ఉదయం పాఠశాలకు వచ్చిన కొద్ది గంటల్లోనే చాతిలో నొప్పి వస్తుందని సహచర ఉపాధ్యాయులకు చెప్పాడు. వెంటనే టీచర్లు సోమాచారిని జగదేవపూర్ లోని ఓ ప్రైవేట్ క్లినిక్ కు తీసుకువచ్చారు. గమనించిన వైద్యుడు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో కారులో హైదరాబాద్ తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

**సంతాపం వ్యక్తం చేసిన ఎంఈఓ, ఉపాధ్యాయులు**

ఆకాల మరణం చెందిన ఉపాధ్యాయుడు సోమచారి మృతి పట్ల ఎంఈఓ మాధవరెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా నేత శంకర్, మండల అధ్యక్షుడు సత్తయ్య, పిఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్ శర్మ, మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాయక్, యూటిఎఫ్ రాష్ట్ర నేత వెంకట్ కిరణ్, మండల శాఖ నేతలు రాంచంద్రం, ప్రవీణ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, కనకయ్య, ఉపాధ్యాయులు చంద్రకళ, సరోజ, జలేందర్ రెడ్డి, పరశురాములు, ఎంఆర్ సి సిబ్బంది బాలు, కరుణాకర్, గోవర్ధన్, రమణ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థలలో అత్యధిక స్థానాలు సాధిస్తాం

- రాష్ట్ర అధ్యక్షుడుకి ఘన సన్మానం - భారీ బైక్ ర్యాలీతో స్వాగతం - మండల అధ్యక్షుడు హరీష్





**కొల్చారం (ప్రజాజ్యోతి )** రానున్న స్థానిక ఎన్నికలలో గ్రామ గ్రామాన కమలం జెండా ఎగిరేస్తామని మండల పార్టీ అధ్యక్షులు హరీష్ దిమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నూతనంగా ఎన్నికైన తర్వాత మెదక్ పర్యటనకు తొలి సారి శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు విచ్చేసిన సందర్భంలో మండల కేంద్రం కొల్చారం నుండి ఏడుపాయల టీ జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. శాలువాతో రాష్ట్ర అధ్యక్షుడిని మండల అధ్యక్షుడు హరీష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ మోస పూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన ప్రభుత్వం పై ప్రజలు విసిగి పోతున్నారని అన్నారు.పార్టీ పట్ల అహర్నిశలు కృషి చేసి దుర్గాభవాని ఆశీస్సులతో మండలంలో అత్యధిక స్థానాలు సాధిస్తామని తెలిపారు. అలాగే ఈ పర్యటనతో పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి వాతావరణం ఏర్పాటు చేయడానికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబారి చంద్ర గౌడ్, జిల్లా నాయకులు రాజేంద్ర గౌడ్ , చింతల యాదగిరి , జిల్లా కౌన్సిల్ నెంబర్ శేఖర్ యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి గిరి, రవి, నాని మండల ఉపాధ్యక్షులు యోగొండ, వెంకట్, రవి గౌడ్, చంద్రశేఖర్, మండల కార్యదర్శి శివలాల్ రాష్ట్రానికి అధ్యక్షులు పూల్ సింగ్, దళిత మోర్చా అధ్యక్షులు క్రిష్ణ, మైనారిటీ మోర్చా ఖలీల్, బూత్ అధ్యక్షులు సత్య నారాయణ, అంజనాయక్, క్రిష్ణ, క్రిష్ణ గౌడ్, కృష్ణ ముదిరాజ్, గంగరాజు, పోచందర్, ఆంజనేయులు, కృష్ణ, గోవర్ధన్, లింగం,, అంజి, కృష్ణ, మహేష్, అనీల్,దుర్గాప్రసాద్ మండలం సీనియర్ నాయకులు ప్రకాష్, శివ,మహేష్,సంతోష్,మాన్యెన్య, సంగమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం, డ్రగ్స్ రహిత జహీరాబాద్ నిర్మిద్దాం





**జహీరాబాద్, జూలై 18( ప్రజా జ్యోతి న్యూస్ )** డ్రగ్స్ రహిత సమాజం, డ్రగ్స్ రహిత జహీరాబాద్ నిర్మిద్దాం. విద్యార్థులు యువకులు క్రమశిక్షణ, డ్రగ్స్ కు దూరంగా ఉండటంతోనే భవిష్యత్తులో రాణించగలరు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ అవగాహన కల్గి ఉండాలి. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కార్యక్రమమం అభినందనీయం. ఎస్ఎఫ్ఐ డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జరిగిన సెమినార్ లో పట్టణ సీఐ శివలింగం, జహీరాబాద్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో శుక్రవారం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో "మత్తు పదార్థాలు వాడరాదు- భవిష్యత్ పాడు చేసుకోరాదు" అనే అంశంపై నిర్వహించిన సెమినార్లో జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శివలింగం మాట్లాడుతూ విద్యార్థులు యువకులు క్రమశిక్షణ అలవర్చు కోవాలని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఏ రంగం లోనైనా రాణించగలరని ప్రత్యేకించి నేటి సమాజంలో మహమ్మారిగా వ్యాప్తి చెందు తున్న డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ రహిత సమాజం, డ్రగ్స్ రహిత జహీరాబాద్ ను నిర్మించడంలో విద్యార్థులు యువకులు కీలక పాత్ర పోషించాలని దానికి దూరంగా ఉండా లని దీని పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డ్రగ్స్ తో పెద్ద ఎత్తున ఆరోగ్య సమస్యలు కుటుంబ సమస్యలు కుటుంబా లకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆ రకంగా విద్యార్థిని విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఇలాంటి అవగాహన పై సెమినార్లు నిర్వహించడం పట్ల ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంఘాలను కార్యకర్తలను అభినందించారు. డ్రగ్స్ రహిత సమాజం డ్రగ్స్ రహిత జహీరాబాద్ నిర్మించడంలో అందరూ తమ తమ పాత్రకి పోషించాలని, డ్రగ్స్ వాడేది, అమ్మేది తెలిస్తే అలాంటి సమాచారం పోలీస్ లకు అందజేయాలని అన్నారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశం, ఎస్ ఎఫ్ ఐ జిల్లా మాజీ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం, ఎస్. మహిపాల్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రాజేష్, కళాశాల లెక్చరర్లు సురేష్,షరీఫ్, అనితా రెడ్డి, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు తిరుపతి మహేష్, మహేశ్వర్, వినోద్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన వారికి కొంగుబంగారం మహంకాళి మాత

- గత కాలం నుండి రామాయంపేట రక్షణ దేవతగా అమ్మోరు గడ్డ తల్లి
- వందల సంవత్సరాల రావి చెట్టు నాగేంద్ర నీ రూపం
- పూర్వంలో బలులుగొన్న దేవత నేడు కరుణాల తల్లి
- ప్రతి ఏట బోనాలు భక్తిశ్రద్ధలతో పూజలు
- నిత్య పూజలతో అమ్మవారు ప్రసన్నత
- నేడే కళ్యాణం ఆదివారం బోనాల ప్రదక్షిణ



**ప్రజా జ్యోతి రామాయంపేట జూలై 17** లోకాలనేలే మహంకాళి మాత విశ్వ ప్రళయాన్ని నిర్వర్తించి పాపులను శిక్షించి దన్మార్కులను రక్షించి దుర్గగా అజ్ఞానం నుండి చైతన్యం చేసే సరస్వతిగా సిరి సంపదలను ఇచ్చి సంతానం విజయాలను విజయలక్ష్మి స్వరూపం రామాయంపేట పట్టణంలో వందల సంవత్సరాల క్రితం కలరా వ్యాధి వ్యాపించి ప్రజలు నష్టపోతున్న సమయంలో సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి ప్రతి రూపమును పట్టణానికి చెందిన సరాపు వంశీయులు అమ్మవారిని అమ్మోరు గడ్డ ప్రాంతంలో ప్రతిష్ఠించినట్టు తెలుపుతారు అమ్మవారి దయతో ప్రజలు కలర వ్యాధి నుండి తేరు కొనడంతో ప్రజలు కొంగు బంగారంగా రామాయంపేట రక్షణ దేవతగా పూజిస్తూ ప్రతి సంవత్సరం గతంలో దున్నపోతుల బలి కూడా ఇచ్చేవారు కానీ అమ్మవారిని సాత్విక దేవతగా పురోహితుల చేత పునర్ ప్రతిష్ఠ చేయడంతో పాటు అమ్మవారికి నిత్య పూజాదులు ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారి ఉత్సవాల్లో ఐదు రోజులపాటు జరిగి అంకురార్పణ తోపాటు అభిషేకం నోములు కళ్యాణం బోనాల ఊరేగింపు ప్రదక్షిణ తోపాటు తొట్టెలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది అనేకమంది కోరికలు ఫలించి సంతానం ఇష్ట కోరికలు ఆరోగ్యం కలగడంతో నేటి వరకు అమ్మవారికి ప్రతిరోజు భక్తుల సందడి కొనసాగుతూనే ఉంటుంది దేవాలయం నానుకొని ఉన్న రావి చెట్టు వందల సంవత్సరాల నాగేంద్రుని రూపంగా స్థానికులు భక్తులు భావిస్తారు ఆషాడ బోనాలలో రామాయంపేట నలుమూలల నుండి అన్ని కులాల నుండి బోనాల సమర్పణ జరుగుతుంది ముఖ్యంగా సగర్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక తొట్టెల కొటారు బండ్లు ప్రతి ఇంటి నుండి జరుగుతుంది పట్టణంలోని దుర్గ మ్మ దేవాలయం నుండి దుర్గమ్మ బస్తీ యువజన సంఘం ఆడంబరంగా కొరారుబండి గొర్రె పోతులతో కట్టించి పోతరాజులతో వరకు ఊరేగింపుగా వస్తారు అమ్మవారికి తొట్టెల సమర్పిస్తారు నేడు కళ్యాణోత్సవం తొట్టెల ఊరేగింపు జరుగుతుందని ఆలయ వంశ ధర్మకర్త పాండురంగ చారి కొట్టిండా రవి సారు తెలిపారు.

# ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

- టీయు జెఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి



**రాయపోల్ జులై 18 ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల హామీలు అమలు చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలైపోయారు అని,మలి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. మిగిలిన ఉద్యమకారులు, శారీరకంగా, వృత్తి రిత్యా ఆర్థికంగా ఎంతో నష్టపోయినారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోనే ఉద్యమకారులను ఆదుకుంటామని ప్రకటించిందన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆశిస్తున్నామని తెలిపారు. అలాగే ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 250 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి, ప్రతి నెల 30 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియు జేఏసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర జర్నలిస్టుల విభాగం నాయకులు పుట్ట రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లమల్ల శ్రీనివాస్, ఏలూరు బాబు, విద్యార్థి రాష్ట్ర నాయకులు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మోత్కూరు మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధమల్ల యాదగిరి, గిరిపల్లె మల్లేశం, చంద్రకళ, అక్కారం నర్సింలు, తెగులు కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట జర్నలిస్ట్‌లకు సొంత డబ్బులతో

# 10లక్షల రూపాయల భీమా సౌకర్యంను కల్పిస్తా

జర్నలిజంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి
- లైన్ బెట్టింగ్ యాప్ లను కంట్రోల్ చేసే విధంగా జర్నలిస్ట్‌లు కృషి చేయాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**జిల్లా కేంద్రంలోని విపంచి కళ నిలయంలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల పునశ్చరణ తరగతులు ప్రారంభించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, మాజి మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు , టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ అలీ. ఏం ఎల్ సి దేశపతి శ్రీనివాస్ ఈ సందర్బంగా హరీష్ రావు జర్నలిస్ట్ లకు రాజకీయ నాయకులకు నేర్చుకోవడం అనేది ముఖ్యం అన్నారు. జర్నలిజంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి అని జర్నలిస్ట్ గా విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి.. అన్నారు నేర్చుకోవడం అనేది తప్పులను సరిదిద్దే అవకాశం ఉంటుంది..అన్నారు అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్న రాజకీయ నాయకులకి నేర్చుకోవడం అనేది చాలా ముఖ్యమైనది..అన్నారు-సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత పెడదారి పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. నేర్చుకోవడం అనేది తప్పులను సరిదిద్దే అవకాశం ఉంటుంది..అన్నారు అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్న రాజకీయ నాయకులకి నేర్చుకోవడం అనేది చాలా ముఖ్యమైనది..అన్నారు-సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత పెడదారి పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు..అనిఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లను కంట్రోల్ చేసే విధంగా జర్నలిస్ట్ లు కృషి చేయాలి అన్నారు ఇండ్ల మీద లోన్ తీసుకొని ఆర్థికంగా నష్టపోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. అన్నారుప్రభుత్వం ను కదిలించే వార్తల పై జర్నలిస్ట్ లు దృష్టి సారించాలి.అన్నారు- జర్నలిస్ట్ లకు ఉచిత బస్ సౌకర్యం కల్పించే విధంగా అసెంబ్లీలో చర్చిస్తా.అన్నారు సిద్దిపేట జర్నలిస్ట్ లకు నా సొంత డబ్బులతో 10లక్షల రూపాయల భీమా సౌకర్యం ను కల్పిస్తా అని అన్నారు.

## బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 18(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్, ఉషోదయ కాలనీలో టీపీసీసీ మాజీ కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు స్వీకరించి పోతరాజుల నృత్యాలు వీక్షించారు..

## ఘనంగా జన్మదిన వేడుకలు

**– సీనియర్ జర్నలిస్ట్ శ్రావణ్ కుమార్**





**కుత్బుల్లాపూర్ జులై 18 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం గ్రామంలోని పీపుల్స్ న్యూస్ కార్యాలయం నందు సీనియర్ జర్నలిస్ట్ పీపుల్స్ న్యూస్ ఎడిటర్ కే శ్రావణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తోటి జర్నలిస్టులు ఘనంగా గజ మాల వేసి సాల్వాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు బంధుమిత్రులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రావణ్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా జ్యోతి రిపోర్టర్ వాసాల బాలరాజ్ మాట్లాడుతూ తను సమాజ సేవ చేయాలన్న ఉద్దేశంతో జర్నలిస్టు వృత్తిని ఎంచుకొని అంచలంచలిగా స్వయంకృషితో ఎదిగి ఒక ఎడిటర్ స్థాయికి నిలబడ్డాడు. పీపుల్ న్యూస్ పత్రిక ని స్థాపించి మరి ఎందరికో ఉపాధిని కల్పిస్తూ అందరికీ ఆదర్శంగా నిలబడ్డాడు. ఈ మంచి మనసున్న శ్రావణ్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గడ్డమీది బాలరాజ్, శేషారెడ్డి, శ్రీధర్ వాసాల బాలరాజ్ పంతం వెంకటేష్, కుల్లా రాజు, దేవేందర్, ప్రవీణ్, ప్రశాంత్, లింగారెడ్డి, మోహన్, సాయిరాజ్, సాయి తేజ, తారా సింగ్ వారి బృందం బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగాయి.

## ఆషాడ మాస బోనాల పండగ సందర్భంగా ముస్తాబవుతున్న షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం..

**– ఆలయ ప్రాంగణం శుభ్రం చేసిన సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ**



**కుత్బుల్లాపూర్ ప్రజా జ్యోతి, జూలై 18, ప్రతినిధి :** ఆషాడ మాస బోనాల పండగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే బోనాల ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ నల్లపోచమ్మ ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేయిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం జిహెచ్ఎంసి



పారిశుద్ధ్య కార్మికులతో ఆలయ ప్రాంగణాన్ని చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ముద్దాపురం కృష్ణ గౌడ్ పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఆలయాన్ని తీరొక్క రంగులతో ముస్తాబు చేయిస్తూ విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో భవాని గురుస్వామి బి. భద్రయ్య, బి.విజయ్, మల్లేష్, పోతారాజు సన్నీ, సందీప్, ఐ డాల్స్ డెక్రెషన్ (బొమ్మలు) సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ 320ఎ అడిషనల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రరేటరిగా పి.ఉమా శంకర్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 18 (ప్రజా జ్యోతి) :** లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ 320ఎ, అడిషనల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రరేటరిగా హైదరాబాద్ అమీర్పేటకు చెందిన సమాజ సేవకులు లయన్ పి.ఉమా శంకర్ రెడ్డి ఎంపికయ్యారు. గత 10 సం.లుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అభయ బంజార క్లబ్ ద్వారా పేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమాలు, వికలాంగులకు సైకిళ్ళ పంపిణి, వృద్ధులకు వస్త్రదానాలు, పేద విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ ఫీజులు ఉచితంగా అందజేస్తూ పలు సమాజిక కార్యక్రమాలు తన సొంత డబ్బుతో నిర్వహిస్తున్నారు. గతంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అభయ బంజార క్లబ్ సెక్రటరిగా, అధ్యక్షునిగా లయన్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎ, జెడ్.సి(జోనల్ చైర్పర్సన్) గత సంవత్సరం ఆర్.సి.గా(రిజనల్ చెర్పర్సన్) సమాజ సేవలు అందిస్తున్న లయన్ పి.ఉమా శంకర్ రెడ్డిని డిస్ట్రిక్ట్ 320ఎ, గవర్నర్ లయన్ డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి, పి.యం.జె.యఫ్ లయన్ స్టిక్ ఈయర్ 2025–26 గాను అడిషనల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా లయన్ పి.ఉమా శంకర్ రెడ్డిని లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ అభయ బంజార క్లబ్, అధ్యక్షులు, లయన్ ఆదిరెడ్డి, కార్యదర్శి లయన్ చంద్రశేఖర్, ట్రెజరర్ లయన్ నాగార్జున, లయన్ ఎస్.పవన్ కుమార్, చీఫ్ ఎడిటర్, డిస్ట్రిక్ట్ 320ఎ డైరెక్టర్, లయన్ ఎస్.కోటేశ్వర్ రావు ఇతర కార్యవర్గ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ అధ్యక్షులు లయన్ డా.ఇఎస్.సూర్యనారాయణ, లయన్ నైనాదేవి, ట్రెజరర్, రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్, స్థానికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి







**తాండూర్ జులై 18 ప్రజాజ్యోతి :** మహిళాలలు వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్షమని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు పేర్కొన్నా రు. శుక్రవారం రోజు తాండూరు పట్టణం తులసీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబు రాలలో భాగంగా డ్వాక్రా సంఘాల మహిళలకు 6 కోట్ల విలువ చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలోని 2వేల642 మహిళ సంఘాలకు వడ్డీ రాయితీ కింద ప్రభుత్వం రూ.7కోట్ల78లక్షల విలువగల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. తాండూరు పట్టణానికి చెందిన 60 మహిళ సంఘాలకు బ్యాంక్ లింకేజి ద్వారా రూ.6కోట్ల 10 లక్షల రుణాలు అందించామని చెప్పారు. అదేవిదంగా మహిళలు ఆర్థికంగా పురోగతిసాధించడం కోసం 887 మహిళ సంఘాలకు రూ. 81లక్షల 36లక్షల చెక్కులు పంపిణీ చేశామని చెప్పారు. డ్వాక్రా సంఘాలలోని మహిళ సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల సహాయం. అలాగే సాధారణంగా మరణిస్తే ఇదివరకు పొందిన రుణాన్ని కుటుంబం పై భారం పడకుండా పూర్తిగా మాఫీ చేస్తామని ప్రకటిం చారు.సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుం బాలతో పాటు రాష్ట్రం, దేశం కూడా పురోగతి సాధిస్తుందన్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా మన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆధార్ కార్డు ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరిటనే మంజూరు చేస్తున్నామన్నారు. ఒకప్పుడు అదానీ, అంబానీలకే పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు. మహిళలకు పెట్రోల్ బంకులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు,రైస్ మీల్స్ ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, శిల్ప కళా వేదికలో దుకాణాల ఏర్పాటు, బ్యాంకు లింకేజ్ ద్వారా స్వయం ఉపాధి, వడ్డీ లేని రుణాలు, సోలార్, మహిళ శక్తి క్యాటింన్లు వంటివి ఏర్పాటు చేసి మహిళలకు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్షమన్నారు. అంతేకాకుండా విద్య వ్యవస్థను బాగు చేయాలంటే అది కేవలం మహిళలకే సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ బాధ్యతను మహిళ సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.

గత ప్రభు త్వంలో 2014 నుంచి 2018 వరకు కూడ నాటి ప్రభుత్వం మహిళలకు ప్రతినిత్యం ఇవ్వకుండానే కాలం వెళ్ళదిశారని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇద్దరు మహిళాలకు మంత్రి పదవులు ఇచ్చామని చెప్పా రు.ఈ కార్యక్రమంలో వికారా బాద్ డిఆర్ డిఓ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులు అని చెప్పుకోవడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గుండాలి

**కుత్బుల్లాపూర్ జులై 18(ప్రజా జ్యోతి) :** తమ రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కుత్బుల్లాపూర్ ప్రజలు నమ్మరు. మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా చూపిస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవడం పట్టించడంపై మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ కొంపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు వివిధ పన్నుల రూపంలో చెల్లించిన నిధులను ప్రత్యేక నిధులుగా చెప్పుకోవడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గుండాలి. గతంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానంలో ప్రతిపాదించిన పనులకు కొంపల్లి మున్సిపల్ పరిధిలోని ఇళ్ల రిజిస్ట్రేషన్ల ద్వారా మున్సిపల్ కు వచ్చే ఆదాయం ద్వారా వచ్చే నిధులను నేడు ప్రత్యేక నిధులుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు అసలు ఏ నిధుల కింద ఈ అభివృద్ధి పనులను మంజూరు చేయించారో ప్రజలకు తెలియజేయాలి. యధా లీడర్.... తధా క్యాడర్ అన్నట్టు రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు అబద్ధపు హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుంటే, కుత్బుల్లాపూర్ లోని నాయకులు మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తూ "యధా లీడర్... తధా క్యాడర్" అనే రీతిలో పరిస్థితి తయారయింది. రాష్ట్ర ఖజానాను ఇష్టం వచ్చినట్లు తమ అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తున్న కాంగ్రెస్ పాలకులు మౌలిక వసతుల కల్పనలో, సంక్షేమ పథకాలకు వినియోగించడంలో మాత్రం రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని చెప్పడం హాస్యాస్పదంగా మారింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

నిధులతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసిన నాయకుడు మా నాయకులు, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అనేది ఎంత నిజమో, మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా చూపించి కుత్బుల్లాపూర్ ప్రజలను కాంగ్రెస్ నాయకులు మోసం చేస్తున్నారనేది అంతే నిజం. పాలక వర్గం పదవి కాలం పూర్తయ్యే నాటికి రిజిస్ట్రేషన్‌ల ద్వారా వచ్చే నిధులు 35 కోట్ల రూపాయలు మున్సిపాలిటీలో ఉన్నాయి. మీరు కొత్తగా తెచ్చిన నిధులేమి ఉన్నాయి. పాలకవర్గ సమయంలో శంకుస్థాపనలు చేసిన పనులను మీరు మళ్లీ కొత్త పనులుగా చూపించు ప్రత్యేక నిధులు అని చెప్పడానికి కొంచెమైనా బుద్ధుండాలి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మా నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేరు కనుకే మీ నాయకుడిని కుత్బుల్లాపూర్ ప్రజలు మూడు సార్లు ఓడగొట్టి ఇంటికే పరిమితం చేశారు. అయినా బుద్దిరాలేదు. గత పదేళ్ల కాలంలో కొంపల్లి మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం. మీకు దమ్ముంటే మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు చెప్పేందుకు చర్చకు సిద్ధమా...?12 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు తెచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఏ నిధుల కింద ఈ పనులను చేపడుతున్నారో, ఎప్పటి లోగా ఈ పనులను చేపట్టి పూర్తిచేస్తారో ప్రజలకు తెలియజేయాలి. లేదంటే మేము చెప్పింది అంతా తప్పని ముక్కు నేలకు రాయాలి.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత పదేళ్ల కాలంలో మా నాయకులు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేసిన అభివృద్ధిని చూసిన ప్రజలు వారిని గత ఎన్నికల్లో రాష్ట్రంలోని భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర రాజకీయాలలో మా నాయకులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కి ప్రత్యేక స్థానం ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ నాయకులు తమ రాజకీయ ఉనికి కోసం, ప్రశ్నార్థకంగా మారిన వారి రాజకీయ



భవిష్యత్తు కోసం మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా చూపుతూ కుత్బుల్లాపూర్ ప్రజలను మోసం చేయాలని చూస్తూ డ్రామాలాడుతున్నారు. ఆనాటి రోజులు మళ్ళీ తీసుకొస్తామంటున్న కాంగ్రెస్ నాయకులు....నిజంగా విద్యుత్ కోతలతో, రోడ్లపై విద్యుత్ దీపాలను నిర్వహించినలేని దుస్థితిలో నిజంగా ఆనాటి చీకటి రోజులను గుర్తుచేస్తున్నారు. ఇందుకు నిదర్శనం పాలకవర్గం పూర్తి కాగానే కొంపల్లి, దూలపల్లి ప్రాంతాలలో విద్యుత్ దీపాలు వెలగని పరిస్థితి నెలకొంది.మౌలిక వసతుల కల్పనలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను నిర్మించేందుకు పాఠశాలను సందర్శించేందుకు వెళ్లగా మా పైనే కేసులు పెట్టి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.

కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా అబద్దాలు చెప్పడం మానుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధి విషయంలో అధిష్టానంతో మాట్లాడి ఎన్ని నిధులు తెస్తారో తేవాలి. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ప్రత్యేక నిధులు తెప్పించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామంటే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం విషయంలో పార్టీలకతీతంగా అభివృద్దే ఎజెండాగా ముందుకు వచ్చి పనిచేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందన్నారు.ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ మధు యాదవ్, మాజీ వార్డు సభ్యులు గిరి యాదవ్, మహేష్ యాదవ్, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల లక్ష్మణ్, సీనియర్ నాయకులు నరహరి నత్తి, వేణు, మహమ్మద్ ఖాదర్ షన్ను భాయ్, మురళీ, విజయ్ కుమార్, చంద్రకాంత్, రియాజుద్దీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అభివృద్ధి వైపు గ్రామాలు

**– ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి – పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృధి ఫలాలు**







**పరిగి, జూలై 18 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం పలు గ్రామలలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను శుక్రవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమలలో పాల్గొన్నారు. సయ్యద్ మల్కాపూర్ రూ.10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను రాఘవపూర్ గ్రామంలో రూ.18లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను..జాఫర్ పల్లి గ్రామంలో రూ.22 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను.. కద్లపూర్ గ్రామంలో రూ.8 లక్షలు. సయ్యద్ పల్లి గ్రామంలో రూ.43 లక్షలు రాపోలు గ్రామంలో రూ.18 లక్షలు. చిట్యాల గ్రామంలో రూ. 20 లక్షలు. తొండపల్లి గ్రామంలో రూ.15 లక్షలు. యాబాజిగూడ గ్రామంలో రూ. 28 లక్షలు. ఇబ్రహీం పూర్–8 లక్షలు. మల్లెపేట తండా – 10 లక్షలు. సొండెపూర్ –9 లక్షలు. రూప్సింగ్ తండా– 10 లక్షలు. హీర్య నాయక్ తండా– 10 లక్షలు, రూప్ఖాన్ పేట్ 18 లక్షలు, సుల్తాన్పూర్ 40 లక్షలు, సుల్తాన్ పూర్ తండా 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. జాఫర్ పల్లిలోని మోడల్ స్కూల్లో 2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన ఐమాక్స్ లైట్లను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం రాజ్యాంగ పరిరక్ష ణలో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగం గురించి వివరించి వాటి విలువలను తెలియజేసారు. కండ్లపూర్ గ్రామంలో అటవీశాఖ అధికారులు నిర్వహిం చిన వన మహోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లను 20 లక్షల నుండి 50 లక్షల వరకు ఇప్పటికే వేయడం జరిగింది అని తెలిపారు. ప్రతి గ్రామంలో హైమస్ట్ లైట్లను ఏర్పాటు చేశాం అని తెలిపారు. రేషన్ కార్డులు 5143 మందికి నియోజకవర్గంలో ఇవ్వడం జరుగు తుందని, 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలో నిర్మాణ దశల్లో వున్నాయని, రాబోయే నెల రెండు నెలలో మరో 3500 ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రధాన రహదారులు పరిగి నుండి షాద్‌నగర్‌కి ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం, పరిగి నుండి వికారాబాద్ ఫోర్ లైన్ రోడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పరిగి పట్టణంలోని కొత్త కుంట చెరువును మొదటి విడతలో రూ.21 లక్షలతో కొత్తకుంట అభివృద్ధి పనులు చేపట్టాం అని, ప్రస్తుతం కట్ట వెడల్పు పనులు జరుగుతున్నాయి అని అన్నారు. కొత్త కుంట మినీ ట్యాంక్ బండ్ తరహాలో ఆధునీకరిస్తాం అని రూ.3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం కుంట ఎఫ్టీఎల్ పరిధిలో 29 ఎకరాలకు పెన్సింగ్ వేయిస్తామని, పట్టణ ప్రజలు సేదతీరేలా లైటింగ్ గ్రీవరీని ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఒ, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



**బషీరాబాద్ జులై 18 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయను శుక్రవారం రోజు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సందర్శించడం జరిగింది. తహశీ ల్దార్ కార్యాలయంలో భూభారత్‌కి సంబంధించిన రికార్డ్స్ విరాసత్, పేరు కరెక్షన్, ల్యాండ్ ఎక్సట్, ప్రొబిటెడ్ ల్యాండ్, అసైన్డ్ భూముల గురించి భూ సమస్యల గురించి ఏ విధంగా ఫైల్స్ తయారు చేసి పంపిస్తున్నారని ఒక్కొక్క దానిపైన వివరంగా అడిగి తెలుసుకోవడం జరిగింది, మొత్తం 150 ఫైల్స్ ఉన్నాయి వీటిలో 35 ఫైల్స్ రికార్డ్స్ తయారు చేసి పంపించమని తహశీల్దార్ షాహిదాబెగం తెలిపారు. మిగత ఫైల్స్ కూడా త్వర త్వరగా పంపించాలని తహశీల్దార్ కు తెలిపారు. ఈ కార్యక్రంలో ఉపతహశీల్దార్ రుక్సాహబేగం, ఆర్ఐ నాగర్జున్ రెడ్డి, సూద, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్, అనురాధ, రికార్డు అసిస్టెంట్ నర్సమ్మ, బిచ్చప్ప, అంజీలయ్య, గోవింద్, నవీన్, మున్నప్ప, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిండర్‌లా పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవం





**పరిగి, జూలై 18 (ప్రజాజ్యోతి) :** ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవంను శుక్రవారం పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతల్ గ్రామంలోని కిండర్ లా పాఠశాలలో ప్రిన్సిపాల్ బాబా అర్చన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాబా అర్చన మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారమని, కావున ఇది మహిళల సౌభాగ్యానికి ఆరోగ్యానికి సూచికగా నిలుస్తుందని అన్నారు. ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల అందం ఆరోగ్యంతో పాటు శరీరంలోని వేడిని తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మునగనూరులో ఘనంగా ఎస్ఆర్ మెడికల్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 18 (ప్రజాజ్యోతి) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు రామానుజ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ మెడికల్ ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎస్సార్ మెడికల్ నిర్వాహకులు రత్నాకర్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మునగనూరు పరిసర ప్రాంతాల ప్రజల కోసం ఇక్కడ ఎస్సార్ మెడికల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం నిర్వాహకులు రత్నాకర్ మాట్లాడుతూ అందరికీ అందుబాటు ధరల్లో నాణ్యత కూడిన మెడికల్స్ అందించడమే తమ లక్ష్యం అన్నారు. నూతన ప్రారంభోత్సవం సందర్భంగా కొనుగోలుపై 20 శాతం డిస్కౌంట్ అందిస్తున్నామని ఆయన తెలిపారు.

## పర్యావరణమే ప్రాణకోటికి మూలాధారం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 18(ప్రజాజ్యోతి) :** పర్యావరణమే ప్రాణకోటికి మూలాధారమని, పర్యావరణం కనుమరుగైన రోజు సమస్త ప్రాణకోటి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని, అందుకే ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా గుర్తించి విరివిగా మొక్కలను నాటాలని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంఘీ రమేష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడ వృక్షాలు ఎక్కువగా ఉంటాయో అక్కడ వర్షాలు విరివిగా కురుస్తాయని అలాంటి చెట్లను సంరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సంఘీ రమేష్ మాట్లాడుతూ పర్యావరణానికి ఆధునిక జీవన విధానం ఆటంకం కాకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పర్యావరణ వ్యవస్థలో చెట్టుది ప్రథమ స్థానం అని చెట్టు లేకుండా వాతావరణం లేదని వాతావరణం లేకుండా జీవం లేదని అందుకే ఈ గొలుసు కట్టు బంధాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఒక చెట్టును నరకవలసి వస్తే మరో 10 చెట్లను పెంచవలసిన బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్రకృతిలో లభించే వనరులతో తన జీవితాన్ని సుఖమయం చేసుకోవడానికి మనిషి ప్రయత్నిస్తున్నాడని, పర్యావరణంపై జరుగుతున్న ప్రయోగాల ఫలితంగా జీవకోటికి ముప్పు వాటిల్లేందుకు కారణం అవుతున్నాడున్నారు. చెట్ల పెంపకాన్ని మొక్కుబడిగా కాకుండా బాధ్యతగా గుర్తించినప్పుడే పర్యావరణ పరిరక్షణకు మనం న్యాయం చేకూర్చగలమన్నారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్కూల్లోని తరగతి గదులను పరిశీలించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబోధన నేర్పించిన గురువులకు చదువు కున్న పాఠశాలకు పేరు తీసుకువచ్చేలా చదువులో రాణించాలన్నారు. డిగ్రీ కళాశాలకు అదనపు తరగతి గదుల సౌకర్యాన్ని జూనియర్ కళాశాలలో కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందన, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫరూకి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జహీదా బేగం, ఏకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీహరి రెడ్డి, శ్రీదేవి, డాక్టర్ గోపాల్, పరత్ నజీన్, చెన్నోజి, నరేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, కుమార్, రవళిక, సున్ని, సుమతి, సురేష్ లతోపాటుగా విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆడబిడ్డలచే ఘనమగా కుంకుమ పూజలు

జగిత్యాల, జులై18, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణ చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారంరోజున





2025జులై 18 ఆషాడ మాసం, కృష్ణ పక్షం, ఆఖరి శుక్రవారం అష్టమి పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడిబియ్యంసమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.

ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, దితదితరులు పాల్గొన్నారు.

## రహదారి బాగుపరచాలని మాజీ మంత్రికి విన్నవించుకున్న వార్డు ప్రజలు

జగిత్యాల టౌన్, జులై18, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని 38 వ వార్డులోని పార్క్ ప్రక్క సంధి కాంప్లెక్స్ నుండి కొత్త బస్టాండ్ వెళ్లే రహదారి సమస్యను స్థానికులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన జీవన్ రెడ్డి గారు వెంటనే



రహదారిని అధికారులతో కలిసి పరిశీలించారు రహదారికి కావలిసిన తగు నిధులు సమకూర్చే విదంగా చొరవచేపట్టి రహదారి సమస్య త్వరగా పరిష్కరింపబడే విదంగా కృషి చేస్తానని తెలిపారు.

## గంగమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, జులై 18,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలో గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగపుత్ర గుండ్ల శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిలో శ్రీ గంగామాత విగ్రహాన్ని ఉంచి కొబ్బరి కాయ కొట్టి గంగమ్మ తల్లి బోనాల వేడుకను ప్రారంభించారు. గంగాపుత్ర





గుండ్ల తమ సంప్రదాయ వృత్తి అయిన చేపలు పట్టే పెద్ద వలన అందంగా అలంకరించి ప్రదర్శిస్తుండగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ర్యాలీగా గుడి వరకు తరలి వెళ్లారు. ర్యాలీలో భాగంగా ప్రధాన రస్తాలో డీజే సౌండ్స్ తో పాటు సంప్రదాయల నృత్యాలు చేయడంతో పాటు చేపలు పట్టే విధానాలనువన మహోత్సవ ఏర్పాట్ల పరిశీలన ప్రదర్శించారు. అదే విధంగా డప్పు కళాకారులతో సైతం ప్రత్యేక నృత్యాలు చేశారు. గంగపుత్ర బెస్తలు నిర్వహించిన బోనాల వేడుకలను పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా పూజించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన బోనాలను గంగపుత్రులు ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం నాయకులు గుమ్ముల నర్సిగం, ఆరుమూళ్ళ నరసయ్య, మాజీ కౌన్సిలర్ తోపారపు లావణ్య రజనీకాంత్, జిల్లా ఫిషర్ మెయిన్ కమిటీ చైర్మన్ తోపారపు రజనీకాంత్, తోపారపు రాజు, ఆర్ముల ప్రమోద్,ఆర్ముల భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు మూలస్తంబాలు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ జులై 18:(ప్రజా జ్యోతి )

ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యం కల వ్యవస్థ జర్నలిజం రంగం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో టి.యు.డబ్ల్యు జె(ఐజేయు)ఎన్నికల్లో విజేతలను ఘనంగ సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి బెంజెక్కి సంపూర్ణ చారి,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ,హైదరలీ,సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్,కోరేపు రాజ్ కుమార్,చింత నరేశ్,టిన్యూస్ మనోజ్,మహిళాజర్నలిస్టు సాకేత తదితరులను సన్మానించి వారి సేవలను హరి ఆశోక్ కుమార్ కొనియాడారు.హరి ఆశోక్



కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని,జర్నలిస్టులకు ఆరోగ్యభద్రతను ప్రవేశ పెట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని,చాలీ చాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.జర్నలిస్టుల జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.తమ అసోసియేషన్ జర్నలిస్టులను సన్మానించిన సీనియర్ సిటీజేన్స్ సంఘం అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,యూసుఫ్,యాకుబ్ హుస్సేన్,కస్తూరి శ్రీమంజరి,గంగంజలజ,రాధ తదితరులు పాల్గొన్నారు.

## నవ్య బాలికల జూనియర్ కళాశాలలో తాజా కాంతులతో కొత్త ప్రయాణం అంటూ ప్రేషర్స్ డే వేడుకలు

### ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల పట్టణ ఎస్సై సుప్రియ సంబరంగా జరుపుకున్న ఫ్రెషర్స్ డే వేడుకలు

జగిత్యాల, జులై18,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో 2025 జులై 18 శుక్రవారం రోజున సీనియర్ విద్యార్థినిలు జూనియర్లకు స్వాగతం ఉత్సవాలను ఆనంద ఉత్సాహాల మధ్య పట్టణంలోని కరింనగర్ రోడ్డు లో గల ఆర్ కె కన్వెన్షన్ హాల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల టౌన్ ఎస్సై సుప్రియ ఈ సందర్భంగా సుప్రియ మాట్లాడుతూ విద్యార్థినిలు సమాజంలో జరిగే అరాచకాల పట్ల ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు శ్రద్ధగా చదివి అనుకున్నది సాధించాలని తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి తన తండ్రి గారి కోరిక మేరకు పట్టుదలతో చదివి మొదటి ప్రయత్నంలోనే పోలీసు శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపిక అయ్యానని అయినను తాను ఇంకా మంచి స్థానానికి వెళ్లేందుకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతానని, విద్యార్థినిలు కూడా తమ లక్ష్యాలను ఉన్నతంగా ఏర్పరచుకొని వాటి సాధనకు ముందుగా ఒక్కో విజయాన్ని సాధిస్తూ అంతిమ లక్ష్యం వైపు వెళ్లాలని పది మందికి ఆదర్శప్రాయంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల్లో రాష్ట్రస్థాయి మార్కులు, ఇంజనీరింగ్, మెడిసిన్ లలో సీటు సాధించిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆత్మీయతతో కొత్తగా అడుగుపెట్టిన విద్యార్థులను స్వాగతించగా, విద్యా సంస్థ పరిపక్వతను, సాంస్కృతిక విలువలను



ప్రతిబింబించేలా ఈ వేడుకలు జరుపుకున్నారు విద్యార్థుల అబ్బురాన్ని రెట్టింపు చేసేలా కలశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు మార్గదర్శక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ %-% "విద్యాభ్యాసం అనేది కేవలం పుస్తకాలపైనే కాకుండా, విలువల పరంగా మన జీవన దిశను నిర్దేశించేదిగా ఉండాలి. ఈరోజు మీరు చేసిన మొదటి అడుగు రేపటి విజయం వైపు తీసుకెళ్లాలి" అని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్,కళాశాల సిబ్బంది కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.

కలశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ సాధనకు ఆత్మవిశ్వాసం, వినయం, క్రమశిక్షణ అనేవి ఎంత ముఖ్యమో వివరిస్తూ స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు.

ఈ కార్యక్రమాన్ని విద్యార్థులే సమన్వయంతో నిర్వహించగా, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జోష్ తో సాగాయి. పాటలు, నృత్యాలు, స్కిట్‌లు, క్విజ్ పోటీలతో వేడుకలు కాస్తా ఉత్సవంగా మారాయి. జూనియర్ విద్యార్థులు తమలోని కళా ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని ఈ వేదికగా పొందారు. అలాగే "బెస్ట్ ఫ్రెషర్", "బెస్ట్ టాలెంట్", "మిస్ ఫ్రెషర్", "మిస్టర్ ఫ్రెషర్" లాంటి విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

సీనియర్ విద్యార్థుల సమర్పణలో "జ్ఞాపకాలు %-% జ్ఞానం" అనే థీమ్ తో విద్యార్థుల ప్రయాణం ప్రారంభదశ నుంచి ఉన్నత విద్యాకోసమైన సంకల్పం వరకు సాగాలని సూచించే ఓ చిన్న నృత్యాన్ని ప్రదర్శించగా,



అందరినీ ఆలోచింపజేసింది.

పలువురు తల్లిదండ్రులు కూడా కార్యక్రమానికి హాజరై కళాశాల నిర్వహణను ప్రశంసించారు. విద్యార్థుల కోసం ఈ స్థాయిలో సాంస్కృతిక, మానవీయ విలువలకు ప్రాధాన్యం ఇస్తూ పాఠ్యేతర కార్యక్రమాలు నిర్వహించడాన్ని వారు అభినందించారు.

చివర్లో ప్రత్యేక విందుతో కార్యక్రమం ముగిసింది.

ఇలా ఫ్రెషర్స్ డే కార్యక్రమం విద్యార్థుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచుతూ, శ్రద్ధతో విద్యాభ్యాసం చేసేందుకు స్ఫూర్తినిచ్చేలా నిలిచింది.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గాలి పెల్లి ఈశ్వర్ కుమార్, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులతో నిరుపేదలకు

- **కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి అంటే భయం**
- **ఏకే 47 అయి జనాలను హింసిస్తావా?**
- **కాంగ్రెస్ లో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డిపై అనేక కేసులు..**
- **పదేళ్ల నిరీక్షణ తర్వాత రేషన్ కార్డుల పంపిణీ.**
- **నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్**

జమ్మికుంట, జూలై18( ప్రజాజ్యోతి ):

జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మండిపడ్డారు. శుక్రవారం జమ్మికుంట



పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,మున్సిపల్ పరిధిలో 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళులో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తున్నారని, ప్రోటోకాల్, ప్రోటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఆవుతుందా అని ప్రశ్నించారు?. సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని, వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు. లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు..

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### పి అర్ టి యూ టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల అర్బన్, జూలై18, ప్రజాజ్యోతి:

జగిత్యాల జిల్లాలో కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తామని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు, జగిత్యాల్ అర్బన్ మండలంలోని కేజీబీవీ ధరూర్ క్యాంప్ వీక్లీ బజార్, పురని పేట మోతే గోపాలరావుపేట్ కొత్తవాడ కజీపూర్ పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత నమోదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీలో ఉపాధ్యాయులు ప్రధానంగా ఎదుర్కొంటున్న మినిమం టైమ్ స్కేల్ ,కేర్ టేకర్ నియామకాలు ,సమ్మె కాలానికి వేతనం, వ్యాయామ ఉపాధ్యాయులకు సి ఆర్ టి లతో సమానంగా వేతనాలు ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి ఇప్పటికే ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు గతంలో కేజీబీవీ ఉపాధ్యాయులు ఎదుర్కొన్న కొన్నిసమస్యలను పి ఆర్ టి యు టి ఎస్ ద్వారానే సాధించామని అన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యా దేవి పద్మ మహిళ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు శశికళ ఉపాధ్యక్షురాలు చందన రాష్ట్ర కార్యదర్శులు ప్రభాకర్ అనుజ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి సుజాత ప్రవీణ్ షఫీ రమేష్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

చొప్పదండి, జూలై 18(ప్రజా జ్యోతి):

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్ద కుర్మపల్లె, రేవెల్లి గ్రామాల్లో గ్రామ ఇంచార్జులు కొట్టె అశోక్, అనుమల్ల సత్యం గ్రామశాఖ అధ్యక్షులు కూకట్ల రాజేష్, కొత్తూరు అజయ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దూరదృష్టితో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందు వరసలో ఉంచడమే కాకుండా ప్రత్యేకంగా చొప్పదండి మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు అందించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ ఎంపిటిసి కూకట్ల తిరుపతి, మాజీ సర్పంచ్ కొత్తూరు శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, కూకట్ల బీరయ్య, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రంగన్న, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, రమణా రెడ్డి, జక్కుల అనిల్ కుమార్, సోమిడి శ్రీనివాస్, కొట్టె చందు,కళ్యాణపు శ్రీనివాస్, జక్కుల జనార్ధన్, బండారి రాజేష్, ఇరుకుల్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

## రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### అన్ని ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకుందామని పిలుపు

### కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాల నిర్వహణ

### కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి,సుజాతనగర్,లక్ష్మీదేవి పల్లి,పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి.రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,సబ్సిడీ గ్యాస్,ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని,కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు.ఈ సమావేశాల్లో తూము చౌదరి,పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న,మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన కూసంపూడి.

సత్తుపల్లి జూలై18(ప్రజా జ్యోతి).

బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనను సత్తుపల్లి మాజీ



మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ శుక్రవారం ఆయనను కలిసి బొకేతో స్వాగతం పలికారు. పలు సమస్యలు,రాజకీయ విషయాలపై ఆయనతో క్షుణ్ణంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బి ఆర్ ఎస్ కైవసం చేసుకోవాలని, మున్సిపాలిటీ మనమే దక్కించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ,వార్డులలో కమిటీలు వేసుకొని గెలుపు దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.

## వైరా నియోజకవర్గ సమస్యలపై కేటీఆర్ కు వినతి.

కారేపల్లి, జూలై 18, ప్రజా జ్యోతి :

సింగరేణి మండలానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్ శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు వైరా నియోజకవర్గ పలు సమస్యలపై వివరించారు. నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నప్పటికీ గతంలో మన పార్టీలో



కొంతమంది మదన్ లాల్ కు వ్యతిరేకంగా పనిచేసే మదన్లాన్ని ఓడించడంలో అహర్నిశలు కష్టపడ్డారని గౌసుద్దీన్ కేటీఆర్ కు వివరించారు. వైరా నియోజకవర్గంలో మదన్లాల్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కార్యకర్తలను తన ఎన్నంటే ఉంటూ సేవలు అందించారు. వైరా నియోజకవర్గంలో మదన్లాల్ కుటుంబం నుండి వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఇవ్వాలని కేటీఆర్ కు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గంలో ఒక శక్తివంతమైన పార్టీ అని ఆ పార్టీ అంతే కొనసాగాలంటే మదన్లాల్ సతీమణి మంజులకు నియోజకవర్గ బాధ్యతలను అప్పజెప్పాలని ఆయన కోరారు.

## బిజెపి, ఆర్ఎస్ఎస్ మతతత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం

ఇల్లందు, జులై 18, ప్రజాజ్యోతి:

దేశంలో ఆర్ఎస్ఎస్, బిజెపి అనుసరించే మత ఆధిపత్య ధోరణులు దేశానికి ప్రమాదకరమని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జాతీయ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య లు పేర్కొన్నారు. ఇల్లందు పట్టణం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి మతచాయాలు అలుముకొని యూనివర్సిటీలు, భిన్న మతాలు, మీడియా, రాజకీయ అభిప్రాయాలకు స్వేచ్ఛ లేకుండా ఒకే మతం, ఒకే జాతి, ఒకే దేశం అంటూ హిందుత్వ దేశంగా మార్చేందుకు ప్రజాస్వామ్య విలువలు, భారత రాజ్యాంగంపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపి స్వేచ్ఛను కోరుకున్న వారిని టార్గెట్ చేస్తూ అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి నిర్బంధిస్తున్నారని విమర్శించారు. బీజేపీ మతతత్వ విధానాలపై దేశ ప్రజలు సంఘటితంగా పోరాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 420 హామీలను మేనిఫెస్టోలో పెట్టి, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, 7వ గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామని అధికారంలోకి వచ్చి, ప్రకటించిన హామీలను అమలు చేయకుండా ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో రేషన్ కార్డులను కూడా నిరుపేదలకు అందించకుండా, బ్రోకర్లకు అవకాశాలు కల్పించి భారీ అవినీతి అక్రమాలకు తెర లేపారన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లను ఇవ్వడం అన్యాయం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం చూస్తే ముఖ్యమంత్రి నుండి మొదలుకొని ప్రతిపక్ష నేత కేటీఆర్ వరకు బాధ్యతగా మాట్లాడేటువంటి వైఖరిని వదిలేశారని, నేల బాలు రాజకీయాలు చేయడం, మాట్లాడడం అనేటువంటిది ఒక విధానంగా పెట్టుకున్నారని, రాజకీయ విధానాలు గౌరవప్రదంగా ఉండాల్సింది పోయి, ప్రజలు అసహించుచుకునే విధంగా పరస్పరం ద్వేషించుకుంటున్నారని, ఇది రాజకీయ విలువలకు విఘాతం కలుగుతుందని విమర్శించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అధికార పార్టీ ప్రలోభాలకు కానీ, అధికార పార్టీ వర్గీయులకు లోను కాకుండా, డబ్బు ప్రలోభాలకు లోను కాకుండా ప్రజాస్వామ్యానికి అద్దం పట్టేలా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్ల తరలింపులో ఇల్లందు ఏజెన్సీకి అన్యాయం చేశారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్ల తరలింపును వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో ఇల్లందు, గార్ల, బయ్యారం, మహబూబాబాద్ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నీళ్లు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టును పాత డిజైన్ ప్రకారమే నిర్మాణం చేసి ఈ ప్రాంత ప్రజలకు నీళ్లు అందించాలని, లేనియెడల ఈ ప్రాంత ప్రజలని సమీకరించి బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్ర అరుణ, కేజీ రామచందర్, కె. రమ, నాయకులు కెచ్చల రంగారెడ్డి, గోకెనపల్లి వెంకటేశ్వర్లు, ముద్దా బిక్షం, నాయని రాజు, పాయం చిన్న చంద్రన్న, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా )జిల్లా నాయకులు ఈసం శంకర్, మాచర్ల సత్యం, యాకుబ్ షావలి, రేసు బోస్, వాంకుడోత్




అజయ్, బుర్ర వెంకన్న, యదళ్ళపల్లి సావిత్రి, పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి.

- **పాలిటెక్నిక్ ఫీజులు పెంచొద్దు.**
- **కళాశాల వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలి.**
- **ఎస్ ఎఫ్ ఐ నూతన మండల కమిటీ ఎన్నిక.**
- **ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్**

పాలేరు జూలై18 ప్రజా జ్యోతి

కళాశాలలో పాఠశాలల్లో కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పాలిటెక్నిక్ ఫీజును ఫీజులను పెంచొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులు నిలుపుటం లేదని దీంతో విద్యార్థులు సుమారు 1 కిలోమీటర్ నడిచి వెళ్లి బస్సు ఎక్కవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళాశాల వద్ద బస్సులను నిలిపేలా చూడాలని, లేదంటే విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు,



పాలిటెక్నిక్ ఫీజులు 161 శాతం పెంచి పేద విద్యార్థి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపి, విద్యార్థులను ప్రభుత్వం విద్య నుండి దూరం చేస్తుందని విమర్శించారు.కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వాలు మారుతున్న గాని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి విధానం మారడం లేదని, వెంటనే ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రతి తరగతి గదికి ఉపాధ్యాయుని నియమించాలని,పెండింగ్ లో ఉన్న రూం. 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక.

అధ్యక్ష కార్యదర్శులుగా ఉమేష్, జ్ఞానేశ్వర్. సహాయ కార్యదర్శి. మణికంఠ, కన్వీనర్ కో కన్వీనర్: కోమలి , అస్మా కమిటీ సభ్యులు వేణు, విశ్వతేజ, అజయ్ ,రాము మనికంట ,శ్యామ్ ,మహేష్ బాబు, కోషిని ,స్రవంతి, కీర్తన, ప్రియాంక , భార్గవి 21 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్, మండల ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్, విగ్నేష్ , తదితరులు పాల్గొన్నారు.

# పనుల నాణ్యతపై పట్టింపు లేదా?

### -పాత యంవిటిసి కార్యాలయ మరమ్మత్తు పనులు తూతూమంత్రమేనా

### -రూ. 15 లక్షల మరమ్మత్తు పనులపై కానరాని పర్యవేక్షణ

ఇల్లందు, జులై 18, ప్రజాజ్యోతి:

సిరుల తల్లి సింగరేణికి 100 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. ఎంతోమంది సింగరేణి కార్మికులు వారి ప్రాణాలను బలంగా పెట్టి దేశానికి వెలుగులు అందిస్తున్నారు. కార్మికుల కష్టంతో వచ్చిన ఆదాయం దుర్వినియోగం అవుతున్నాయనే విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. సింగరేణి ఇల్లెందు ఏరియా పాత యంవిటిసి కార్యాలయాన్ని పరిస్థితుల ప్రభావం నేపథ్యంలో 24 ఏరియాకు బదిలీ చేయడం జరిగింది. పాత నాణ్యతతో ఉండాల్సిన మరమ్మత్తు పనులు నాసిరికంగా నాణ్యత లేకుండా నిర్వహిస్తుండడంతో అవి మూన్నాళ్ళ ముచ్చటగా మరే ప్రమాదం ఉందని, దీనిపై సంబంధించిన అధికారులకు పట్టింపు లేదా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు సైతం పనుల పర్యవేక్షణపై పట్టించుకోకపోవడంతో నాసిరకపు వస్తువులతో సదరు కాంట్రాక్టర్ పనులు చక్క పెడుతున్నాడని విమర్శలు ఉన్నాయి. అసలే పాత కార్యాలయం కావడం దానికే మరమ్మతులు చేపట్టి అందులోనే పనులు






యంవిటిసి కార్యాలయానికి కొత్త మెరుపులు దిద్దుతున్నారు. నూతన ఓసి కార్యాలయంగా మార్చే యత్నంలో అధికారులు ఈ యంవిటిసి కార్యాలయానికి మరమ్మతులు చేస్తున్నట్లు సమాచారం. కొత్త ఓసి ప్రారంభానికి ముందే కార్యాలయానికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో సుమారుగా రూ. 15 లక్షలను వెచ్చించి యంవిటిసి కార్యాలయ రూపురేఖలు మార్చుతున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా పది కాలాలు చక్కదిద్దుకోవాలని ఆలోచనలో అధికారులు ఉన్నప్పటికీ చేపడుతున్న పనులకు సంబంధించి నాణ్యత లేకుండా పనులు చేపడితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం తప్పదని పలువురు పేర్కొంటున్నారు. కార్యాలయానికి కొత్త రూపురేఖలు తీసుకురావాలని భావిస్తున్న అధికారులు పాత వాటిని తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేయాలనుకుంటున్నప్పటికీ పనుల్లో మాత్రం నాణ్యతలేని రేకులు, పైపులను వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇల్లందు ఏరియాలో జరుగుతున్న యంవిటిసి అభివృద్ధి పనులకు సంబంధించి కొత్తగూడెం నాణ్యత అధికారుల పర్యవేక్షణ కరువైందని



ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సుమారుగా 3 రోజులుగా యంవిటిసికి సంబంధించిన పనులు నిలిచిపోయినట్లు విశ్వసనీయ సమాచారం. యంవిటిసితోతో సహా ఏరియాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి కొత్తగూడెం నాణ్యత అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించి పనులను కొన్ని ఏళ్ల తరబడి ఉండేలా జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో సింగరేణి యాజమాన్యం రూ లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న గుత్తేదారుల కమిషన్లకు అభివృద్ధి పనులకు ఆదిలోనే ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత సివిల్, కొత్తగూడెం క్వాలిటీ అధికారులు స్పందించి యంవిటిసి కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు నాణ్యతతో ఉండేలా కాంట్రాక్టర్ తో పనులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అదేవిదంగా అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కార్మికులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై సివిల్ అధికారిని వివరణ కోరగా పాత యంవిటిసి కార్యాలయం పనులలో సదురు కాంట్రాక్టర్ నాణ్యత మెటీరియల్ ను వినియోగించి పనులు పూర్తి చేయాలని సూచించడం జరిగిందని పేర్కొన్నారు.

## నానో యూరియా వినియోగంతో రైతులకు మేలు

### అగ్రికల్చర్ మండల అధికారి రామడుగు వాణి

పాలేరు జూలై18 ప్రజా జ్యోతి

నానో యూరియా వినియోగంతో పంటలు అధిక దిగుబడి వస్తుందని, తద్వారా రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి రామడుగు వాణి తెలిపారు. కూసుమంచి మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో సునీల్ అనే రైతు పత్తి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం డ్రోన్ తో నానో యూరియా పిచికారి చేస్తుండగా అగ్రికల్చర్ అధికారులు క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏవో వాణి మాట్లాడుతూ సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా



వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణంగా యూరియాలో నత్రజని వినియోగం సామర్థ్యం 30 నుండి 40% ఉంటుందన్నారు. నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి పుల్లయ్య, పెంద్ర అంజయ్య, బత్తుల కన్నయ్య, సునీల్, కొండయ్య, కూసుమంచి మండల ఏఈవోలు రవీందర్, సాయిరాం, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## కూసుమంచి ఎంపిడివో గా రామచంద్రరావు

పాలేరు జూలై18 ప్రజా జ్యోతి

కూసుమంచి మండల పరిషత్ అధికారి గా రామచంద్రరావును నియమిస్తూ జడ్పీ సీఈవో దీక్షరైనా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఎంపీడీవో గా పనిచేసిన వేణుగోపాల్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఇక్కడే ఎంపీవో గా పనిచేస్తున్న రామచంద్రరావుకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శుక్రవారం ఎంపీడీవో గా రామచంద్రరావు పూర్తి బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జీళ్ళచెరువులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

పాలేరు జూలై18 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. వర్షాకాలం కావడంతో గ్రామంలోని అన్ని వీధుల్లో డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటే వాటిని పరిశీలించి నీటిని తొలగిస్తున్నారు. స్థలం ఓనర్లను పిలిపించి నీటినీ తొలగించాలని సూచించారు.



తొలగించికపోతే నోటీసులు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, అయితగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ..

### విద్యా ప్రమాణాలు మరింతగా పెంచాలి.. దేవరకద్ర యం ఈ ఓ బలరాం

దేవరకద్ర జులై 18 ప్రజా జ్యోతి

ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు నిరంతరంగా కృషి చేయాలని స్థానిక ఎంఈఓ బలరాం కోరారు. శుక్రవారం మండల పరిధిలోని హజిలాపూర్ లోని





ప్రాథమికోన్నత పాఠశాల,లక్ష్మీ పల్లి, బస్వాయిపల్లి లోని ప్రాథమిక , ఉన్నత పాఠశాలలను యం ఈ ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల లోని ఉపాధ్యాయుల బోధన తీరును, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాలను యం ఈ ఓ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత పాఠశాలల హెచ్ యం లు , ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మరింతగా పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థికి తెలుగు, ఆంగ్లం లలో చదవడం, రాయడం , గణితంలో చతుర్విధ ప్రక్రియలు ఖచ్చితంగా రావాలని సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా అవసరమైన బోధనాభ్యాసన సామగ్రిని ఉపయోగించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం అమలుకు సంబంధించి ఎఫ్ ఆర్ ఎస్, యం డి యం యాప్ లలో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఈ విషయంగా ఏ మాత్రం నిర్యక్ష్యం చేసిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన-ల్ల÷టెందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు- చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# నారాయణపేట- కోడంగల్ ఎత్తిపోతలకై భూములు కోల్పోతున్న రైతాంగానికి మార్కెట్ విలువ ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి డిమాండ్

నారాయణపేట జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి జులై18:

అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట మండల మహాసభ కోటకొండ గ్రామంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యాలయం (మార్క్స్ భవన్) లో అఖిలభారత ఐక్య రైతు సంఘం ( ఏఐయుకేఎస్) ప్రతినిధులతో రైతు సంఘం మండల అధ్యక్షులు బురుజుకాడి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య వక్తలుగా అఖిల భారత ఐక్య రైతు సంఘం( ఏ ఐ యు కె ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, సిపిఐ ఎంఎల్ మాస్లైన్ డివిజన్ కార్యదర్శి కే కాశీనాథ్ హాజరై మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తూ రైతులు వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి ధర నిర్ణయించి 2022 సంవత్సరం నాటికి దేశ రైతందాన్ని రెట్టింపు ఆదాయంతో ధనవంతులుగా మారుస్తామని హామీ ఇచ్చింది. దీనికి పూర్తి భిన్నంగా రైతాంగ సమస్యలు ఏ మాత్రం పట్టించుకోకపోవడమే కాకుండా దేశానికి అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టే విధంగా రైతుకు నష్టం కలిగించే విధంగా కార్పొరేట్లకు,పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను తీసుకోవడం, రైతు వ్యతిరేక కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకురావడంతో దేశ రైతాంగం ఒక్క





తాటిపైకి వచ్చి సంయుక్తా కిసాన్ మోర్చ (ఎస్ కె ఎం ) ఏర్పాటు చేసుకుని ఢిల్లీ కేంద్రంగా ప్రపంచం కనివిని ఎరగని రీతిలో రైతాంగం 13 నెలల పాటు ఉద్యమించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ మెడలు వంచి నల్ల చట్టాలను వెనక్కి నెట్టగలిగిందన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెబుతూ తాము కోరుకున్నట్టుగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి దాని అమలుకై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తానని 2021 నవంబర్ న రాతపూర్వకంగా హామీ ఇచ్చాడన్నారు. కానీ నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయకపోగా దొడ్డి దారిన జాతీయ మార్కెట్ వ్యవసాయ చట్టాన్ని తీసుకువచ్చి మరో మారు దేశ రైతాంగాన్ని వంచించ చూస్తున్నాడన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలన్నారు. కొ నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా వెనుకబడిన నారాయణపేట ప్రాంతా భూములకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, భూ సేకరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతాంగానికి ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారంగా రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని, రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్లో సాగు చేస్తున్న రైతులకు డిఏపి ఏరియా కొరత లేకుండా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పాలకుల విధానాల మూలంగా దేశవ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో నెట్టబడింది అన్నారు. దేశంలో రైతాంగ సమస్యలను, మారిన ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులను శాస్త్రీయంగా విశ్లేషించుకుని దేశవ్యాప్తంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఎఐయూకెఎస్) దేశంలో, రాష్ట్రంలో,జిల్లాలో రైతు ఉద్యమాలను సమీక్షించుకోని రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయుటకు,ప్రతిష్టపరుచుకొనుటకు జాతీయస్థాయి, రాష్ట్ర, జిల్లా మహాసభలల్లో భాగంగా నారాయణపేట జిల్లా మహాసభలను 2025 జూన్ 25న నారాయణపేట జిల్లా కేంద్రంలో, రాష్ట్ర మహాసభలు 2025 ఆగస్టు 25, 26న ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ పట్టణంలో నిర్వహించుటకు రైతు సంఘం నిర్ణయించుకోవడం జరిగింది. కాబట్టి రైతులు, రైతాంగ ఉద్యమకారులు,ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని పై తేదీల్లో జరుగు మహాసభలను జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేయడం జరిగింది. అనంతరం నారాయణపేట మండలం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బుజ్జికాడి నారాయణ, కార్యదర్శిగా అంగడి బాలకృష్ణ,ఉపాధ్యక్షులుగా కోలుకుంది కాశన్న,సహాయ కార్యదర్శిగా మంగలి సుభాష్,నీరటి అంజి, కోశాధికారిగా మంగలి హనుమంతు తోపాటు 11 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బి నరసింహ, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు ఎదిరింటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్,ఉపాధ్యక్షులు వెంకట్ రాములు,కోశాధికారి హాజీ మలక్ కృష్ణ,కె.బసప్ప,రామాంజనేయులు, బి వెంకటయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### శాఖ మంత్రి దనసరి సీతక్క

చిట్యాల( ప్రజా జ్యోతి), జూలై 18:

కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాచిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల



ఆవరణం లో శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ అధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబురాల వేదికను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్లు తో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంగంలో సభ్యులుగా ఉన్న మహిళ మరణిస్తే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా సంఘం లో సభ్యులుగా చేర్పిస్తున్నామని, అలాగే తల్లిదండ్రులు లేని 16 సంవత్సరాలు నిండిన యువతులను సంగంలో చేర్చుతున్నామని తెలిపారు. అమ్మ చేతి వంటకు కేరాఫ్ అడ్రస్ ఇందిర మహిళా శక్తి అని, అందుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు. గోదాంలు, మిల్లులు, పెట్రోల్ బంకులు, కోళ్ల ఫామ్ లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ విద్యుత్తు, ఆర్టీసీ బస్సులు ఇలా అనేక రకాల వ్యాపార సదుపాయాలు మహిళా సంఘాలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రుణాలు ఇచ్చామని, క్రమశిక్షణతో తిరిగి చెల్లింపు చేశారని అలాంటి సంఘాల కు వడ్డీ మాఫీ చేసి తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన జరగాలని, మహిళలు సంతోషంగా ఉండాలని, మహిళ సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం క్షేమంగా ఉంటుందని, పిలల్లను బాగా చదిస్తారని వివరించారు. నియోజకవర్గంలో 6 బస్సులు ఆర్టీసీకి మహిళా సంఘాల ద్వారా ఇచ్చామని ప్రతి నెలా ఒక్కో బస్సుకు 70 వేల రూపాయలు ఆర్టీసీ చెల్లిస్తున్నట్లు



తెలిపారు. సంగంలో సభ్యురాలు ప్రమాద వశాత్తు మరణిస్తే 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహిళలు మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్తువుల వ్యాపారాలు చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. మహిళా సంఘాలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరుమహిళా సంఘాలలో సభ్యులుగా చేరాలని సూచించారు. శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వం అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మండలానికి ఒకటి చొప్పున బస్సు ఇస్తున్నామని అన్నారు. నైనిపాక లో 4 ఎకరాలలో సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని, విద్యుత్తు ప్రభుత్వమే కొనుగోలు చేసి సంఘాలను నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళా సంఘాల పేరున మూడు సోలార్ విద్యుత్ ప్లాంటులు కూడా ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మహిళ సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు ఆరోగ్య శ్రీని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. మిగులు రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేసినా, చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 6700 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెల్లించామని, అలాగే నిమ్స్ లో అంచనాలు వేయించి ఆరోగ్య శ్రీ కవరు కానీ 1100 మందికి ఉచిత వైద్య సేవలు అందించామని తెలిపారు. చదువుకున్న విద్యావంతులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ధనవంతులు తినే బియ్యమే పేదలు తినాలన్న సంకల్పంతో సంవత్సరానికి 4 వేల కోట్ల రూపాయలు భారం పడుతున్నా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. సన్న దాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. ఆనాడు వై ఎస్ రాజశేఖర రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తునిచ్చారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదకల ఇళ్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ఇప్పటి వరకు గృహజ్యోతి ఉచిత విద్యుత్తుకు 280 కోట్లు చెల్లించామని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో గాంధీనగర్ వద్ద ఇంటిగ్రేటెడ్. మోడల్ రెసిడెన్షియల్. పాఠశాల నిర్మాణము చేపట్టనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు సందర్భంగా 6 గురు వ్యక్తులు, 1190 జీవాలు మరణించాయని, 124 చెరువులు తెగిపోయాయని ఆనాడు ముఖ్యమంత్రి పరామర్శించలేదని, తమ ప్రభుత్వం ఏర్పాటు తదుపరి మరణించిన వ్యక్తులకు, జీవాలకు పరిహారం, అలాగే తెగిన చెరువులకు 30.70 కోట్లతో మరమ్మతులు చేసి పంట పొలాలకు సాగు నీరు అందించామని తెలిపారు. జిల్లాలో ఇసుక దందాకు చెక్ పెట్టామని, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన పనులు, విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టు పనులు, 6 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, మొబైల్ చేపల విక్రయ వాహనం, చెల్పూర్ లో మిల్లెట్ యూనిట్ వంటి మహిళా సాధికారతకు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు మహిళలకు పథకాలు వర్తింపచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ఫ్ డైరెక్టర్ రజని, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, ఆర్డిఓ రవి, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, సింగిలో విండో చైర్మన్లు, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహాకరించని కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు-పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని



చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు..

## ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక దృష్టి: భట్టి

మొదటిపేజీ తరువాయి..

ఏర్పడింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. హరిత విప్లవం కోసం కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు నిర్మించింది. ప్రపంచదేశాలకు పంట ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని భట్టి విక్రమార్క అన్నారు.



## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్‌ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు-పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967